

# అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

వివరాలు లోపలి పేజీల్లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 07, జూలై 2025 | 16 పేజీలు





# ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు.. మహర్దశ

## కళాశాలలలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు

2 లో..

అందులో భాగంగానే జిల్లాలో 11 జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్‌లు, ఎలక్ట్రీషియన్, శానిటేషన్ మరమ్మత్తులు చేయాల్సి ఉన్నదాని ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి నివేదించింది. అందులో సివిల్ వర్క్ లో సంబంధించినవి కాంపౌండ్ నిర్మాణాలు ఫ్లోరింగ్ సిమెంట్ వర్క్‌లు, ఎలక్ట్రిషన్ సంబంధించినవి విద్యుత్ మోటార్లు ఫైరింగ్ కరెంటు రిపేర్ ఎలక్ట్రికల్ సంబంధించిన పనులు, సానిటేషన్ వర్క్ సంబంధించినవి పైపులైన్స్ డ్రైనేజీ వాటర్ సప్లై మోలిక వసతులు బాత్రూం తదితర వాటికి సంబంధించినవి వాటికి ఈ నిధులతో పూర్తిస్థాయిలో పనులు చేయనున్నారు. జగిత్యాల జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ,ఉండగా జిల్లాలోని కథలాపూర్ గొల్లపల్లి, జగిత్యాల బాలుర ,బాలికల కళాశాలలు నూతనంగా నిర్మాణాలు కాగా వాటిలో ఎలాంటి మరమ్మతులు అవసరం లేకపోవడంతో వాటికి నిధులు కేటాయించలేదు. మిగతా కళాశాల మేడిపల్లి మండలంలో నూతనంగా జూనియర్ కళాశాల మంజూరు కాగా మండల కేంద్రంలో ఓ భవనం అద్దెకు తీసుకొని జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్నారు. కాగా జిల్లాలోని 11 జూనియర్

**ప్రతి కళాశాలలో మౌలిక వసతులు కల్పన**

**జిల్లాలో 11 జూనియర్ కళాశాలలో మరమ్మతులు**

**కళాశాల మరమ్మతులపై1 కోటి 8 లక్షల నిధులు కేటాయింపు**

**జూనియర్ కళాశాలల లో సివిల్ వర్క్‌లు, ఎలక్ట్రికల్ , సానిటేషన్ మరమ్మతులకై నిధులు కేటాయింపు**

**రాష్ట్రంలో జూనియర్ కళాశాలలకు 56 కోట్ల 16 లక్షల నిధుల కేటాయింపు**

**విడుదలైన 25 శాతం నిధులు**

రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కళాశాలలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా పూర్తిస్థాయిలో మోలిక వసతులు కల్పిస్తూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మోలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించడానికి ప్రభుత్వం సిద్ధమై ఇప్పటికే 25శాతం నిధులు మంజూరు చేసింది.అందులో భాగంగానే జగిత్యాల జిల్లాలో 16 జూనియర్ కళాశాలలు ఉండగా 11 జూనియర్ కళాశాల ల మరమ్మతులకు రూ లు 1 కోటి 8 లక్షల 33 వేల రూపాయల నిధులు కేటాయించింది. జిల్లాలో 11 కళాశాలలకు సంబంధించి సివిల్ వర్క్ లు, ఎలక్ట్రికల్ ,శానిటేషన్ పనుల కు నిధులు కేటాయించింది.

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త



2 లో..

# లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు

**దళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త**

శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను, ఆశయాలను, ఆకాంక్షలను బీజేపీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమ కూరిస్తే... 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెరవేర్చారన్నారు. దేశ స్వాలంబన కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ పరితపిస్తే మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా పేరుతో దేశం స్వయం సమృద్ధి సాధించేలా ఆచరణలోకి తీసుకొచ్చిన మహనీయుడు నరేంద్రమోదీ అని తెలిపారు. "దేశ విభజన సమయంలో అనుకోని పరిస్థితుల్లో మాతృభూమికి తిరిగి వస్తే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకొచ్చిన ప్రభుత్వం



3వ పేజీలో...

# చిన్నారి హితిక్ష హత్య కేసులో నిందితురాలు.. చిన్నమ్మేనా..?

**కుటుంబ కలహాలే హత్యకు కారణమా..?**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

నేటి సభ్య సమాజంలో స్వంత కుటుంబ సభ్యుల మధ్య కలహాలు చోటు చేసుకోవడం.. అట్టి కలహాలు గొడవలకు దారితీసి ఆ గొడవలు హత్యలు చేసేంత వరకు వెళ్లడం సర్వ సాధారణం అయి పోయింది. ఇటీవల రెండు రాష్ట్రాలలో పలు కారణాల చేత భార్యలను భర్తలు చంపడం, భర్తలను భార్యను చంపడం

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మహార్దశ

(మొదటి పేజీ తరువాయి..)

కళాశాలలో మరమ్మతులు అవసరం అయ్యాయి. అందులో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సారంగాపూర్ కు సివిల్ పనుల నిమిత్తం 2లక్షల 50 వేలు ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం 1 లక్ష యాభై వేలు, అసానిటేషన్ పనుల నిమిత్తం 1,70,000 మొత్తం 5 లక్షల 70 వేల నిధులు కేటాయించారు. అలాగే మెట్పల్లి జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం ఏడు లక్షలు ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం నాలుగు లక్షలు సానిటేషన్ పనుల నిమిత్తం ఒక లక్ష యాభై వేలు మొత్తం 12 లక్షల 50 వేల నిధులను కేటాయించారు. అలాగే ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం 1,82,000 ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం ఒక లక్ష రూపాయలు శానిటేషన్ పనుల నిమిత్తం రెండు లక్షల 28 వేల రూపాయలు మొత్తం ఐదు లక్షల పదివేల రూపాయలను కేటాయించారు. అలాగే ధర్మపురి జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం నాలుగు లక్షల 50 వేలు ఎలక్ట్రిక్ పనుల నిమిత్తం ఒక లక్ష 10వేలు,సానిటేషన్ పనుల నిమిత్తం రెండు లక్షల 50 వేలు మొత్తం 8 లక్షల పదివేల రూపాయలను కేటాయించారు. అలాగే బీర్పూర్ జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం ఐదు లక్షల 70 వేల రూపాయలు ఎలక్ట్రికల్ నిమిత్తం 35వేల రూపాయలు సానిటేషన్ నిమిత్తం 88 వేల రూపాయలు మొత్తం 6 లక్షల 93 వేల రూపాయలను కేటాయించారు. అలాగే మల్లాపూర్ జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం ఒక లక్ష 10000 వేలు ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం ఒక లక్ష 35000 సానిటేషన్ పనుల నిమిత్తం ఒక లక్షా 35000 మొత్తం 3 లక్షల 80 వేల రూపాయలను కేటాయించారు. రాయికల్ జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం 11లక్ష ల 12 వేల రూపాయలు ఎలక్ట్రిక్ పనుల నిమిత్తం 36000 శానిటేషన్ పనుల నిమిత్తం రెండు లక్షల 15 వేల రూపాయలు మొత్తం 16లక్షల 95 వేల రూపాయలను కేటాయించారు. అలాగే మల్యాల జూనియర్ కళాశాలకు సివిల్ పనుల నిమిత్తం ఏడు లక్షల 50 వేలు, ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం 6,55,000 సానిటేషన్ పనుల నిమిత్తం ఒక లక్షా 95000 మొత్తం 16 లక్షల రూపాయలను కేటాయించారు. కోరుట్ల జూనియర్ కళాశాల బాలికల సివిల్ పనుల నిమిత్తం 1,30,000 ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం 1, 85,000 వేలు, సానిటేషన్ పనుల నిమిత్తం నాలుగు లక్షలు మొత్తం 7 లక్షల పదిహేను వేల రూపాయలు కేటాయించారు. అలాగే కోరుట్ల జూనియర్ కాలేజ్ బాలుర సివిల్ వర్క్ నిమిత్తం 12 లక్షలు మొత్తం 12 లక్షలు కేటాయించారు, అలాగే కొడిమ్యాల జూనియర్ కళాశాలకు సివిల్ వర్క్ ల నిమిత్తం 11 లక్షల పదివేలు ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం మూడు లక్షలు మొత్తం 14 లక్షల పదివేల రూపాయలను కేటాయించారు. కాగా 11 జూనియర్ కళాశాలల సివిల్ ఎలక్ట్రికల్ సానిటేషన్ మరమ్మత్తులకు మొత్తం ఒక కోటి 8 లక్షల, 33 వేల రూపాయలను ప్రభుత్వం కళాశాలల మరమ్మత్తు నకై ప్రభుత్వం కేటాయించగా ఇప్పటికే ప్రభుత్వం 25శాతం నిధులను మంజూరు చేసింది. కాగా ఆయా కళాశాల మరమ్మత్తు పనులు చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాలల పేరెంట్స్ కమిటీ వారు, లేదా ఐకెపి మహిళా సంఘాల సభ్యులు, లేదా విద్యార్థుల పేరెంట్స్ అయినా ఈ కాంట్రాక్టు పనులను చేయవలసి ఉంటుంది. ఇతర వ్యక్తులు ఎవరు ఈ కాంట్రాక్టు పనులు చేయడానికి వీలు లేదు. ఇప్పటికే 25 శాతం నిధులు డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నుండి విడుదల అయినాయి కమిటీ ఫామ్ అయిన వెంటనే సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్, పనులు నిర్వహించే కమిటీ సభ్యుల తో బ్యాంక్ జాయింట్ అకౌంట్ తీయడం జరుగుతుంది. రాష్ట్రంలో జూనియర్ కళాశాలల మరమ్మత్తు పనుల నిమిత్తం 56 కోట్ల 16 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల మరమ్మత్తులపై నిధులు కేటాయించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మౌలిక వసతుల కల్పన పూర్తిస్థాయిలో చేపట్టడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

జూనియర్ కళాశాలలో మరమ్మత్తులతో విద్యార్థుల్లో ఆనందం బి నారాయణ ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ జగిత్యాల జిల్లాజిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 16 ఉండగా అందులో 11 కళాశాలలకు మరమ్మత్తుల నిమిత్తం ఒక కోటి ఎనిమిది లక్షల 33 వేల రూపాయలు కేటాయించడం అందులో 25 శాతం నిధులు మంజూరు చేయడం తో కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడంతోపాటు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం సంతోషంగా ఉంది గతంలో కళాశాలలకు మౌలిక వసతులు లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొనగా నేడు మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించడంతో కళాశాల బోధన సిబ్బందితోపాటు, సిబ్బంది,

విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతి జూనియర్ కళాశాల విద్యార్థుల సంఖ్య పెంచాలని పేర్కొన్నారు.

## శ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

నరేంద్రమోదీదే....శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే"అని కొనియాడారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్,ఆదివారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక నేతలతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశం కోసం, పార్టీ కోసం ముఖర్జీ చేసిన త్యాగాలను కొనియాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఆ ప్రకటనలోభారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు అని కొనియాడారు.పార్టీ,రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ,దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షుడు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే అని వివరించారు.కాశ్మీర్ వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ కార్డు తప్పనిసరి చేస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసిందన్నారు. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇది బీజేపీ సాధించిన తొలి విజయమన్నారు. స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్థం చేసుకోవచ్చన్నారు. భారతదేశ రక్షణ కోసం అణ్వాస్త్రాల్వు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు, ఆ మహనీయుడి ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందిస్తున్న ఘనమైన నివాళి అని వివరించారు....

## తెలంగాణ గళమై నినదించిన నాయకుడు ప్రణయన్న

### ప్రణయ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నాం

### మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*జూలై 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :* మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాల్లో దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొనడం జరిగింది. బాలసముద్రం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లోదాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా మొదట వారి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూఅను నిత్యం ప్రజల పక్షంగా పోరాడిన నేత ప్రణయన్న అని కొనియాడారు.అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ వాణి ని వినిపించిన తెలంగాణ బిడ్డ, ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రణయ్ భాస్కర్ గారిని గుర్తు చేశారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు.తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు ప్రణయ్ అన్న అని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వారు చూపిన బాటలోనే నడుస్తూ...

స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగింది. మలిదశ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారని గుర్తు చేశారు.



## బీరుపూర్ ఎస్.ఐ చేతుల మీదుగా సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

### సైబర్ క్రైమ్ పై పోరాటంలో తుంగూర్ యువకుడు..

### అభినందించిన ఎస్.ఐ కుమారస్వామి

బీర్‌పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో తుంగూరు గ్రామానికి చెందిన సామాన్య యువకుడు కందుకూరి స్వామి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ జగిత్యాల జిల్లాలో సైబర్ వారియర్ అనే వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ వలన మోసపోయిన వారికి సలహాలను ఇస్తూ ఇంకా ఎవరు మోసపోకుండా నష్టపోకుండా అవగాహన కల్పిస్తూ సామాజిక సేవలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, "సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్"ను బీర్‌పూర్ ఎస్.ఐ కుమార స్వామి గారి చేతుల మీదుగా ఆదివారం ఉదయం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ కుమార స్వామి మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్‌ను వాడుతున్నారు. అయితే, వాడకంతో పాటు జాగ్రత్తలు కూడా అవసరం. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఓటిపి లు,బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్వర్డు ఇతరులతో పంచుకోవద్దు.ఫోన్ కాల్స్, ఫిషింగ్, మెసేజ్‌లు,సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదు,లాటరీ మోసాల నుండి అప్రమత్తంగా ఉండాలని" హెచ్చరించారు.జగిత్యాల సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కందుకూరి స్వామి మాట్లాడుతూ, "సైబర్ భద్రత ఇప్పుడు అన్ని వయస్సుల వారికి అవసరమైంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలామందికి ఈ మోసాలపై అవగాహన లేదు.అందుకే ఈ పోస్టర్ రూపకల్పన చేసి,"సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజలకు అవగాహన అందించడమే మా లక్ష్యం.ప్రతి నెలా సైబర్ అవగాహన కార్యక్రమాలు,ఆన్‌లైన్(జూమ్ )సెషన్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం మా ప్రణాళిక" అని తెలిపారు.ఈ పోస్టర్‌లో ప్రధానంగా ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి, మోసపోతే ఏ నంబర్‌కు ఫిర్యాదు చేయాల్సిన నెంబర్(1930), మరియు ప్రజలు తక్షణం ఎలా స్పందించాలి అన్న విషయాలు స్పష్టంగా చెప్పబడ్డాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ సత్యనారాయణ, సంధ్య లు జగిత్యాల సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కందుకూరి స్వామి,హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆడెపు వెంకటేష్,కందుకూరి మహేష్, కందుకూరి (పెద్ద)స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భద్రంగా " మన జిల్లాలో మన నీరు" ..!

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూగర్భ జలాల వృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని, ఇది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో స్వచ్ఛమైన గాలికోసం విరివిగా మొక్కలను పెంచుతు అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు మన జిల్లా మన నీరు అనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శ్రీకారం చుట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ చుక్కనీరు వృధాకాకుండా తక్కువ ఖర్చుతో ప్రతీఇల్లు, గ్రామ, మండల, జిల్లా కార్యాలయాల్లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని వివిధ శాఖల వారీగా లక్ష్యం నిర్దేశించారు. ఒకప్పుడు వారసత్వ సంపదగా భూములు ఆస్తులు ఉండేవని, కానీ ఇప్పుడు గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, కలుషితంలేని నీరు అందించాలిసిన అవసరం ఏర్పడింది ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ పచ్చదనం ఉండాలన్నారు. ఆ పచ్చదనం కోసం ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో భాగంగా జిల్లాలో 30లక్షల మొక్కలను నాటే లక్ష్యంగా పెట్టుకొని విజయవంతంగా జరిగేందుకు వివిధ శాఖల అధికారులు కార్యాచరణ రూపొందించారన్నారు.

# చిన్నారి హితిక్ష హత్య కేసులో నిందితురాలు చిన్నమ్మనేనా..?

### ◆ కుటుంబ కలహాలే

### హత్యకు కారణమా..?

కోరుట్ల, ప్రభాతవార్త :

నేటి సభ్య సమాజంలో స్వంత కుటుంబ సభ్యుల మధ్య కలహాలు చోటు చేసుకోవడం.. అట్టి కలహాలు గొడవలకు దారితీసి ఆ గొడవలు హత్యలు చేసేంత వరకు వెళ్లడం సర్వ సాధారణం అయిపోయింది. ఇటీవల రెండు రాష్ట్రాలలో పలు కారణాల చేత భార్యలను భర్తలు చంపడం, భర్తలను భార్యను చంపడం పరిపాటిగా మారింది. బంధాల మధ్య కుటుంబ, ఆస్తి, భూతగాధాలు, అక్రమ సంబంధాలతో కుటుంబాల మధ్య చిచ్చులు చిలరేగుతున్నాయి. కారణాలు ఏవైనా కుటుంబ సభ్యుల మధ్య హత్యలు జరుగుతుండడంతో సమాజంలో బంధాల మధ్య విలువలు దిగజారుతున్నాయి. కోరుట్ల పట్టణంలో శనివారం జరిగిన చిన్నారి హత్య లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పట్టణంలోని ఆదర్శనగర్ కు చెందిన హితిక్ష అనే చిన్నారి నిత్యం ఇంటిలో ఆనందంగా చిన్నమ్మ అంటూ తిరిగే ఆ పాప పాలిట చిన్నమ్మనే మృత్యు దేవతగా మారి చిదిమే స్తుందని తెలుసుకోలేకపోయింది. మొహర్రం వేడుకల్లో భాగంగా పెద్దపులుల వేషధారణల వెంట ఆనందంగా తిరిగిన చిన్నారిని తన చిన్నమ్మ రా అని పిలవగానే ఆనందంగా వెళ్లాగా నిందితురాలు హితిక్ష ఇంటి పక్కన గల మరో ఇంటికి తీసుకువెళ్లి ఆ ఇంటి బాత్రూం లో గొంతు కోసి చంపేసినట్లు వినికిడి. ఈ హత్యలో మరెవరైనా పాలు పంచుకున్నారా అన్న కోణంలో దర్యాప్తు చేపడుతుండగా, సిసి ఫుటేజ్ ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు చిన్నారి హత్య కేసులో నిందితురాలిని గుర్తించినట్లుగా తెలుస్తుంది. పోలీసుల విచారణలో నిందితురాలు నిజాలు బయటపెట్టినట్లు సమాచారం.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

ధర్మపురి ,ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా ఆవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని రాయపట్నం చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతి కాగితాలు లేకుండా, అక్రమంగా ఆరు ఆవులు, రెండు లేగ దూడలను ఓ బొలెరో వాహనంలో తలిస్తుండగా అట్టి వాహనాన్ని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే ఆవులను లేక దూడలను గోశాలకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఇద్దరు అందులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత ఐలు మల్లేష్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో నేత్రదానం చేసిన ఐలు మల్లేష్ కు శ్రద్ధాంజలి



ఘటించి అభినందనలు తెలిసిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీటీసీ లు బోరకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, అలాగే డాక్టర్ కే సతీష్ తో పాటు ఇతర నాయకుడు ఓదెల గ్రామ స్తులైన ఐలు మల్లేష్ యాక్సిడెంట్లో మరణించగా కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానం పై అవగాహన కల్పించడంతో వారు ఒప్పుకోవడంతో ఎల్వీపి టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపినారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి భాగ్యలక్ష్మి ౖ..భార్య రాధిక. కుమారులు నిశాంత్ రెండవ కుమారుడు సుశాంత్ కూతురు సహస్ర లకు అలాగే నేత్రదానానికి సహకరించిన పల్లె రమేష్ సునీత ఐలు స్వామి పోతుగంటి వెంకటేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,జాతీయకార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు ,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారులు రమేష్ , ఓదెల ప్రతినిధులు మేరుగు సారంగం,క్యాతం మల్లేశం, డాక్టర్ కోండ్ర వేణు, అల్లం సతీష్ . క్యాతం.వెంకటేశ్వర్లు తదితరులు ధన్యవాదాలు తెలిపినారు.

## కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్

### శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు సిబ్బంది

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయం లో పదవి బాధ్యతలు చేపట్టారు.బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణం లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కుడా అధికారులు సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటితో నిండిన డ్రైనేజీ

### నీరు మురుగు గా మరి దుర్గంధం వెదజల్లుతుందని

### ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు

*నడికూడ, జులై 5,ప్రభాతవార్త:*

నడికూడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో సైడ్ డ్రైనేజీ లో నీరు చేరి అధ్వానంగా మారిందని అ కాలనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి కి పలుమార్లు చెప్పినప్పటికీ స్పందించడం లేదంటూ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మురుగు కాలువలో నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని వారు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గ్రామ అధికారి స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

*నల్లబెల్లి, జులై 5, ప్రభాతవార్త*

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన



సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం నల్లబెల్లి మండలంలోని 9 ప్రధాన కులాల నేతలంతా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి, వైనాల వీరస్వామి, భోగభద్రయ్యలతో కలిసి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ దేశంలోని బీసీ కులాలు తమ శారీరక శ్రమ ద్వారా చేస్తున్న ఉప్పత్తిపై హక్కుల ఏకుండా నాలగవ శ్రేణి పౌరులుగా ఓటర్లుగా మాత్రమే చూస్తున్న అగ్రవర్ణ ఆదిపత్య కులాలు మాత్రం రాజ్యాధికారం అనుభవిస్తూ రాష్ట్రంలో, దేశంలోని పాలకులందరూ పన్నుల భారాలు మోపుతూ, దేశ సంపదను బహుజనులకు దక్కకుండా చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు విద్యా వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కఉండా కుట్ర చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో తెంటాణ ప్రభుత్వం చేసిన స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను మోడి ప్రభుత్వం ఆమోదించకుండా కాలయపాన చేస్తుండగా ఇది సాకుగా చూపిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపకుండా గ్రామ పాలనను కుంటు పడేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు సీలింగ్ ప్రకారం 50 ఉండాల్సిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఆగమేఘాల మీద తీసుకువచ్చిన మోడి ప్రభుత్వం బీసీలకు ఎందుకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సకల రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి గత పదకొండు సంవత్సరాలుగా కృషి చేయలేదన్నారు. 2019లో తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు గుట్టుచప్పుడు కాకుండా తెలంగాణ ప్రభుత్వం కూడా అమలు చేసిందంటే అగ్రవర్ణపు పాలకులంతా ఒక్కటే అని తేలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, సామాల లక్ష్మినారాయణ, బొద్దుల నర్సయ్య, కొండ్లె అశోక్, బొద్దుల దశరథం, ఉడుత వీరన్న, మాటూరి హరీష్, బాషబోయిన సమ్మయ్య, భూస కుమారస్వామి, బత్తిని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రోజు వారి కూలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని వన్పల్లి గ్రామంలో ఆదివారం రోజు ఆర్థిక ఇబ్బందులతో రోజు వారి కూలి కుమ్మరి పోచయ్య (65) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది పోచయ్య కు ఒక్కగానొక్క కూతురు చిన్నతనం నుంచే అనారోగ్యనికి గురి కాగా తిరగరాని దవాఖానలు తిరుగుతూ అక్కడ ఇక్కడ అప్పులు చేస్తూ ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసి తీవ్ర ఇబ్బందుల్లో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. అంతలోనే తీవ్ర మనోవేదనకు గురై చేసిన అప్పులు తీర్చలేక చేసుకుందామంటే గుంట భూమిలేక కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు బాధితునికి భార్య రాజవ్వ(55) కుమార్తె తిరుమల(25) ఉన్నారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన చొప్పరి సదానందం (35) మద్యానికి బానిసై మద్యం మత్తులో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య చొప్పరి భారతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త చొప్పరి సదానందం కూలీ పని చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తరుచూ మద్యం సేవిస్తూ మద్యానికి బానిసయ్యాడని పేర్కొన్నారు. శనివారం తన భర్త ఇంట్లో ఉండగా తాను కూలీ పనులకు వెళ్లానని తెలిపారు. తన మరిది చొప్పరి రాకేష్ తనకు ఫోన్ చేసి సదానందం కనిపించడం లేదని తెలిపాడని, దీంతో తాను, రాకేష్ తన భర్త కోసం వెతకగా గ్రామ శివారులోని ఊర చెరువు వద్ద పురుగుల మందు సేవించి కింద పడిపోయి ఉండటాన్ని గుర్తించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించామని తెలిపారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

## గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు

### సిహెచ్ రవీందర్ రాజు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు. శనివారం హంటర్ రోడ్ లో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ,అన్ని రకాల గురుకుల పాఠశాలల సమయం ఉదయం 9 గంటలకు మార్చాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలల పని వేళలతో అటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని యాజమాన్యంలోని గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలని, నైట్ డ్యూటీ ల నుంచి మహిళ ఉపాధ్యాయులను మినహాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, మెరుగు ప్రసన్నా నంద్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కలిసికట్టుగా ముందుకు సాగాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై దేశ పౌరులుగా ప్రజలందరు ఏకమై కలిసి కట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఆదివారం కోరుట్లలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మున్సిపల్, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు శ్రమజీవులకు కార్మికుల పక్షాన అనేక సంస్కరణలు తెచ్చిన ఆద్యుడు భారత పార్లమెంట్ లో నలబై ఎండ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు దేశ అత్యున్నత అవార్డు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతటి మహానీయుని పెరిట కోరుట్ల పట్టణంలో నిర్మాణం అవుతున్న పార్కు పనులు మధ్యలోనే అగిపోవడం బాధకరమన్నారు. ఇకనైనా వెంటనే సంబందిత కాంట్రాక్టర్లని పిలిచి పనులు పూర్తి చేయించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ను పేట భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్యాల లచ్చయ్య,



మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు బెక్కెం అశోక్, బొల్లె గంగాధర్, పసుల చిన్నయ్య, సామల్ల దశరథం,శనిగారపు రాజేశ్వర్, చిట్యాల అశోక్, రాంబాబు, రవి సంజీవ్, రూపెష్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సంస్థాపనకే అవతారాలు

### బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరిశర్మ

**కోరుట్ల, ప్రభాతవార్త :** సమాజంలో అధర్మం, అవినీతి పెరిగినప్పుడు ధర్మ సంస్థాపన కోసమే భగవంతుడు అవతరిస్తాడని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ఖీశ్రీ నారద మహా పురాణ సప్తాహంఖి 3వ రోజు ఆదివారం వైభవంగా జరిగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు, సమితి సమన్వయ కార్యదర్శి భోగ శ్రీధర్ దంపతులు గురువందనం చేశారు. ప్రవచనంలో భాగంగా శ్రీమహావిష్ణువు ప్రతీ అవతారంలో చాలా కాలం తమ ఉనికిని చూపారని, కేవలం హిరణ్యకశిపుని సంహారానికి మాత్రమే నరసింహా వతారం అన్నారు. అలాగే బలి చక్రవర్తిని అంతమొందించి ధర్మస్థాపన చేయడానికై వామనమూర్తిగా అవతరించారన్నారు. మనం ఎంత ధర్మబద్ధంగా జీవిస్తున్నా, ఖీఆశఖి అనేది మనల్ని తప్పు దారి పట్టిస్తుందన్నారు. ఆశను అదుపు చేసుకోగలిగితే మన జీవితం అంతా ఆనందమయంగా ఉంటుందన్నారు. వ్యాసుల వారు రచించిన



అష్టాదశ మహా పురాణాలు మన నడవడికి, జీవన శైలికి సూచికలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. కాగా తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సమితి శాశ్వత సభ్యులకు స్వామివారి చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు పిన్నంశెట్టి భానుమూర్తి, అల్లాడి ప్రవీణ్, చలిగంటి వినోద్ కుమార్, గంప శివకుమార్, వనపర్తి చంద్రం, పడిగెల నవీన్, దొంతుల రమేష్, పడిగెల నాగభూషణం, చౌడారపు శ్రీనివాస్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, కంటాల రవీందర్, శ్రీపాద నరసింహాచారి, పడిగెల పవన్, ఎనుగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరిప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

గురు పౌర్ణమిని పురస్కరించుకొని తమిళనాడులో ఈ నెల 10 వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సూపర్ లగ్జరీ బస్సు 8వ తేదీన సాయంత్రం 4 గంటలకు కోరుట్ల నుండి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్.. మీదుగా వెళ్ళి 9వ తేదీన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్.. దర్శనం చేసుకొని అనంతరం 10 తేదీన ఉదయం అరుణాచలం చేరుకొని అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేసి దర్శనం అనంతరం అదే రోజు రాత్రి



బయలుదేరి 11వ తేదీన గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కి తిరిగి వచ్చునన్నారు. ఈ గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీ ధర కేవలం పెద్దలకు ఒక్కొక్కరికి పిల్లలకు రూ. 5వేలు, పిల్లలకు రూ.38వందలు సంస్థ నిర్ణయించిందన్నారు. అన్ని సెస్ చార్జీలు, టోల్ టాక్సులు, బార్డర్ టాక్స్ లు కలుపుకొని టూర్ ప్యాకేజీగా సంస్థ అతి తక్కువ ధరకే అందిస్తున్నదన్నారు. కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. .

# పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మునుమందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ, చిట్యాల లక్ష్మణ్, తేడ్డు విజయ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ సర్కారుకు ప్రజాదరణ

### కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి ప్రజాదరణ ఉందని కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి అనుబంద గ్రామమైన మల్లన్న పల్లి గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు చేసిన హైమాస్ లైకులను ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇచ్చిన హామీల ప్రకారం అన్నింటిని నెరవేరుస్తుందని అన్నారు ఎన్నికల హామీలు లేని సన్నబియ్యాన్ని ప్రజలకు అందించడంతో ప్రజలు మూడు పూటలా భోజనం చేస్తున్నారని అన్నారు ఉచిత విద్యుత్ తో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత లభిస్తుందని తెలిపారు రానున్న సంస్థలతో ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు






# పూర్వ విద్యార్థుల ఘన సమ్మేళనం


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



కోరుట్ల గౌతమ్ హైస్కూల్ 2006-07 తెలుగు మీడియం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం రారాజు ఫంక్షన్ హాల్‌లో జ్యోతిర్మయంగా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడ్డ పాత స్నేహితులు, 18 ఏళ్ల అనంతరం ఒక్కచోట చేరి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఆటలు, పాటలు, చిన్నపాటి అల్లరి సంఘటనలు, ఆనంద కలయికతో వేడుక ఉత్సాహభరితంగా సాగింది. జీవిత ప్రయాణాల్లో స్నేహితుల ప్రాధాన్యతను ప్రతిఒక్కరూ గుర్తు చేసుకున్నారు. గురువుల మందలింపులు, పాఠశాల మోజు, చిన్నప్పటి అనుభూతులు మళ్లీ కనబడినట్టు వేదిక మారింది. ఆనందంతో పాటు కొందరు భావోద్వేగానికి లోనయ్యారు. విజయలక్ష్మి అనే పూర్వ విద్యార్థిని మృతిచెందిన విషయం తెలపడం అందరినీ కలచివేసింది. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. విద్యార్థులు తమ గురువులను సన్మానించి, గౌరవాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పలువార్డులలో రోడ్డు భద్రతను, నీరు నిల్వకుండా నిరోధించడం, వీధులు, రోడ్లు, ప్రజా ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలు, గుంతలను గుర్తించి భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్థాలతో ఆదివారం పూడ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా మీ ఇంటి చుట్టుపక్కల లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ ఇంటి నుంచి వచ్చే తడి, పొడి, హానికర చెత్తలను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త** అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయం లో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహచారి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏతిరాజాం నర్సయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, విజయ్, రాములు, గంగాధర్, పద్మ, ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ మార్కండేయ ఆలయం లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యానగర్ రామాలయంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రత్యే క పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ గీతా భవన్



లో ఇండియన్ రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ జగిత్యాల వారి సహకారం తో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జగిత్యాల పట్టణ నాయకుకులు అధిక సంఖ్యలో హాజరై రక్త దానం చేశారు. జగిత్యాల పట్టణంలో శ్రీ వాల్మీకి ఆవాసం లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా జగిత్యాల పట్టణ నాయకులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు...జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ వృద్ధాశ్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ధర్మపురి రోడ్డులో ఎఫ్ సి జి ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జగిత్యాల నియోజకవర్గం లో ప్రతి వార్డులో,గ్రామాల్లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు, సంజయ్‌కుమార్ అభిమానులు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,శరత్ రావు,శ్రీలత రామ్మోహన్ రావు,బద్దం లత జగన్,పిట్ట ధర్మరాజు, విఘ్నేష్,బాలే శంకర్,దుమాల రాజ్ కుమార్,కుసరి అనిల్,తాజా మాజీ కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జన హృదయనేత, జగిత్యాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా బీర్ పూర్ శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయు రారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, ముమ్ముందు మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకొంటూ ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకం చేయించడం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభిమానులు తెలిపారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారపాక రమేష్,నల్ల మహిపాల్ రెడ్డి, రిక్కల ప్రభాకర్,చ్నిక్ర మారుతి,పర్వతం రమేష్, చిర్నేని శ్రీనివాస్,శీలం రమేష్, ఆడేపు రవి కుమార్, మిట్టపెల్లి గంగన్న, రామకిష్ట్ గంగాధర్,గాజర్ల రాంచందర్ గౌడ్,ఎనుమట్ల హరీష్,గొడుగు కేశవులు, నూర వినోద్,అప్పాల జలంధర్,కలమడుగు రమేష్,సలికే సురేష్, ఇమ్మడి వినీత్,చిర్మేని వివేక్, యశోద రమేష్,అక్కినపెల్లి వేణు,బింగి నరేష్, మామిడిపెల్లి గణేష్, అప్పాల రాకేష్,చల్ల లక్ష్మణ్,పర్వతం మధుకర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కండ్లపెల్లి ఎస్టీలకు ఇళ్ళు మంజూరు చేయాలి

**-తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలి**

**-మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నేత మహంకాళి రాజన్న విజ్ఞప్తి**

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం కండ్లపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గల నాయకపు తండాలో 62 ఎస్టీ కుటుంబాలున్నాయని వారు గుడిసెల్లో జీవనాన్ని సాగిస్తూ ఇళ్ళు లేక, రోడ్డు సౌకర్యం లేక ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని శనివారం రోజున మంత్రి సీతక్క దృష్టికి తీసుకవెళ్లనని కండ్లపల్లి మాజీ సర్పంచ్ మహంకాళి రాజన్న తెలిపారు.తండా వాసులునిత్యావసర వస్తువులు, రేషన్ సరుకులు, జబ్బు పడితే మందులకోసం వేరే గ్రామానికి వెళ్లాలంటే చాలా కష్టపడుతున్నారని వాపోయారు.కిలోమీటర్ కు పైగా దూరం ఉన్నందున రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికీ దృష్టికి మహంకాళి రాజన్న తీసుకెళ్లారు.ఊరికి ఆమడ దూరంలో అడవిలో విసిరేసినట్టు ఉన్న ఎస్టీలకు ఇళ్ళు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని వారికీ ఇళ్ళు మంజూరు చేయడమే కాకుండా ఆ తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు కండ్లపల్లిమాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న విజ్ఞప్తి



చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క విచారించి అర్హులందరికి తక్షణమే ఇళ్ళు మంజూరు చేయాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను అదేశించారాని ఎస్టీ కుటుంబాలు ఎదురుకొంటున్న సమస్యలను విన్న మంత్రి సీతక్క ఇళ్ల నిర్మాణం చేపట్టి, రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించేవిధంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదేశించారాని తెలిపారు.విన్నపం పట్ల సానుకూలంగా స్పందించినందుకు మంత్రి సీతక్క కు కండ్లపల్లి గ్రామ ప్రజల తరఫున రాజన్న కృతజ్ఞతలు తెలిపారు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శించిన మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదు లోని సోమాజిగూడ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అనంతరం ఆయన పూర్తిగా కోలుకొని నందినగర్‌లోని తన నివాసానికి తిరిగి చేరుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ కేసీఆర్‌ని వారి నివాసంలో కలసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ, రాష్ట్ర అభి వృద్ధి, ప్రజల సంక్షేమంపై వివిధ అంశాలపై కెసిఆర్ తో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

## బీర్పూర్ మండల నుతన ఎస్.ఐగా సబ్బని రాజు బాధ్యతల స్వీకరణ

బీర్ పూర్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా లో పలువురు ఎస్ఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.బదిలీల లో భాగంగా బీర్ పూర్ మండల ఎస్.ఐ కుమారస్వామి ని జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ కి బదిలి చేయగా సబ్బని రాజుకి బీర్‌పూర్ మండల ఏస్.ఐగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు. ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ ్మనరసిం హస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడుటకు నిరంతరం కృషి చేస్తాను అని తెలిపినారు.ఓపెన్ డ్రింకింగ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక చొరవ తీసుకుంటాం అని అన్నారు. ఎటువంటి నేర సమాచారం ఉన్న కూడా పోలీసులకు తెలియ చేయాలి అని తెలుపుతూ నేర సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని చెప్పారు. గంజాయి, గుడుంబా పై పోరాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రజల సహకారం ఉండాలి అని ఆకాంక్షి ంచారు..

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మార్కండే దేవాలయంలో పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్లు లత జగన్, దాసరి లావణ్య ప్రవీణ్, కొలగాని ప్రేమలత సత్యం, మేక పద్మావతి పవన్, కూతురు పద్మ చిన్న చంద్రయ్య,నాయకులు చెట్పల్లీ సుధాకర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో ఆదివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా హస్నాబాద్ గ్రామ యూత్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు



## వేములకుర్తి గంగనాల ఆయకట్ట నీటి విడుదల

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం లోని వేములకుర్తి గ్రామంలో గల గంగనాల ప్రాజెక్టు ( మాట్లు) ద్వారా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దిగువకు ఆదివారం నీటిని విడుదల చేశారు. ఈ నీటి ద్వారా వేములకుర్తి గ్రామంతో పాటు దిగివగల యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మొగిలిపేట్, పరిసర గ్రామాలకు నీరు సరఫరా అవ్వడం వల్ల సుమారు 4000 పైగా ఎకరాల పంట పొలాలు నీరు అందుతుంది, ఈ నీటిని విడుదల చేయడం పట్ల వేములకుర్తీ గ్రామ రైతులు, పరిసర ప్రాంత గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మాల గంగన్న, వైస్ చైర్మన్ దుంపట మహేష్, పుప్పాల అశోక్, సందుపట్ల వేణు, బెజ్జరాపు శ్రీనివాస్, అరె మల్లయ్య, పట్నం రాములు, అక్క పెల్లి రాజేందర్, అల్లెపు నర్సయ్య రెడ్డవేన రాజాశేఖర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, బాస రాజమల్లు, కల్లెడ నరేందర్, లంక సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సహకారం అవుతుంది

### -పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

నెక్కొండ, జులై 5, ప్రభాతవార్త



ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో లబ్దిదారుల సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం అప్పలరావుపేట మడిపల్లి గొట్లకొండ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు అనుమతిపత్రాలను టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్ చౌహన్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడెపు మహేందర్ కు ఘన నివాళి

### దశదినకర్మకు హాజరైన పాత్రికేయులు

*ప్రభాత వార్త, వరంగల్ బ్యూరో*

దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, పాత్రికేయులు గోకారపు శ్యాం, సిరిమల్లె సదానందం, సంపతి ప్రభాకర్, ఉసనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పిన్న శివకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

మల్లాపూర్ ప్రభాత వార్త:



మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఆదివారం రోజున ఘనంగా తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ లో శ్రీ కనకసోమేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాల్కొండ గ్రామం ఒడ్డున గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయం వేంపల్లి వెంకటరావుపేట్ రామలింగేశ్వర ఆలయం పురాతన ఆలయాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు ముందుగా గోదావరి గోదావరి స్నానం ఆచరించి స్వామివారికి చతుర్మాస వ్రతం ఆరంభించడం జరిగింది అనంతరం వాల్గొండ మాస జ్యోతిని వెలిగించి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని చిలువేరి లక్షి ్మ ప్రారంభించారు. అలాగే శివ కేశవులకు ప్రీతిపారకంగా పూజా కార్యక్రమాలు అభిషేకాలు శివముష్టి అభిషేకం హోమములు నిర్వహించారు. పురోహితులు బల్లెపెల్లి ప్రభాకర్ శర్మ రమేష్ బొమ్మని రాజశేఖర్ శాస్త్రి సతీషు చిలువేరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘనంగా సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యుజే ఐజేయు ప్రింట్ మీడియా అధ్యక్షుడు లోక రమణారెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన లోక రమణారెడ్డిని గోదూరు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల గౌడ సంఘం సభ్యులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ముున్ముందు మరింత ఉన్నత పదవులు సాధించాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, వీడిసి చైర్మన్ వెంకటస్వామి, సినిమా నటుడు గోదూరు మురళి, బూరం సంజీవ్, జగన్ రావు, బండి విజయ్, నేరెళ్ల సుభాష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘ నాయకులు కట్ట ఆంజనేయులు గౌడ్, మోత్కూరి సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

*బయ్యారం, జూలై5, ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలోని శోక్లతండాలో విద్యుత్‌షాక్‌తో బానోత్ అశోక్‌క చెందిన పాడి ఆవు శనివారం మృతిచెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం తమ పాడి ఆవులను రోజు మాదిరిగా బయటకు మేతకు తీసుకెళ్లగా గాలి దుమారానికి విద్యుత్ వైర్లు తెగి కిందపడగా మేత మేస్తూ వెళ్లిన ఆవుకు ప్రమాదవశాత్తు తగులడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందిందని రైతు అశోక్ తెలిపారు. దీనిపై ఏఈ సుమన్‌ను వివరణ కోరగా గత రెండు రోజుల నుండి గ్రామంలో వ్యవసాయ మోటార్ల విద్యుత్ లైన్‌పనులను విద్యుత్ సిబ్బంది పనులు చేస్తున్నారని గాలిదుమారానికి విద్యుత్ వైర్లు కిందపడడంతో విద్యుత్‌షాక్ వచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో కప్పలు, తాబేళ్లు కూడా మృత్యువాత పడ్డాయన్నారు.



# మెట్‌పల్లి వార్త



## బాలికను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### ◆ టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన హితిక్ష(5) అనే చిన్నారిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన హంతకులను గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బాలిక హత్య సంఘటన పట్ల కరంచంద్, విజయ్ ఆజాద్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులైన ఆకుల రాము కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటన అత్యంత హేయమైనదని, సమాజం ఎటువైపు వెళ్తుందో చిన్నారి పాశావిక హత్య సమాజంలో నేర ప్రవృత్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు.

## ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల హక్కులకై గొంతు ఎత్తి నినాదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్ ను స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన దో నిషా నై చలేగా అంటూ జాతి జాగృతి కోసం గల మెత్తిన వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటీ విజయ్, కుడుకల రఘు, సీనియర్ నాయకులు తోకల సత్యనారాయణ, కొల్లపు శ్రీనివాస్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మిట్టపల్లి కృష్ణమూర్తి గోపినవేణి రమేష్ యాదవ్, తల్లోజి భాస్కర్, పుల్ల సౌజన్య, జంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, సుంకె అశోక్, మద్దెల లావణ్య, కదాస్తు శ్రీనివాస్, మొగిలిపాక రాజయ్య, సాయి ప్రసాద్, సోమిడి సునీత, కౌడే శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వదేశీ అభిమానంతో మాతృభాషలో ఎంఏ పూర్తి చేశారని అన్నారు. అతి పిన్న వయసులో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ గా చేశారని అన్నారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బెంగాలీ ప్రభుత్వంలో మంత్రిగా మరియు స్వాతంత్రం తర్వాత నెహ్రూ ప్రభుత్వంలో పారిశ్రామిక మంత్రిగా చేశారని అన్నారు. పారిశ్రామిక మంత్రిగా ఉన్నప్పుడు అనేకమైన పారిశ్రామిక సంస్కరణలు చేశారని అన్నారు. దేశ విభజన కాలంలోని హిందూ వ్యతిరేక విధానాలు మరియు కాంగ్రెస్ కాశ్మీర్లో ప్రవేశపెట్టిన 370 ఆర్టికల్ వంటి అనేక విధానాలతో విభేదించి మంత్రివర్గం నుంచి బయటకు వచ్చారని అన్నారు. జనసంఘ స్థాపన కాశ్మీర్లో 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమం ఉధృతంగా చేపట్టారని అన్నారు. ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ దో విధాన్ నహి చలేగా నహి చలేగా అంటూ దేశాన్ని ఒక ఆలోచన వైపు సమాయత్తం



చేశారని ఈ సందర్భంగా అన్నారు. నేటి భారతీయ జనతా పార్టీకి మూల మైనట్టి జన సంఘ పార్టీ స్థాపకులు శ్రీ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వతంత్రానికి ముందు స్వతంత్రం తర్వాత దేశానికి ఏనలేని సేవలందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, చదువాల రవి, లంకోజు చంద్రం, పిల్లి గోపాల్ పాల్గొన్నారు.

## ప్రగతి శుభోదయం పాఠశాలలో గోరింటాకు వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణం విద్యానగర్లోని ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రెడ్ కలర్స్ డే సందర్భంగా పాఠశాలలో రెడ్ కలర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గోరింటాకు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆషాడ మాసంలో గోరింటాకు చేతులకు, పాదాలకు పెట్టుకోవడం సూక్ష్మజీవుల నుండి రక్షి ంచుకోవడం జరుగుతుంది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది అన్నారు . శక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది, రక్తప్రసరణను కూడా పెంచుతుంది అని ఆయుర్వేదిక శాస్త్రాలు



చెబుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ లావణ్య అకాడమిక్ ఇన్చార్జి సాయి ప్రియ , జ్యోతి, ధనుశ్రీ , లత , స్వర్ణలత , పద్మ , కవిత, కల్పనా ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ తదితరులు

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా గాంధీనగర్ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం శుక్ల పక్ష



ఏకాదశి నాడు తొలి ఏకాదశి పండుగ జరుపుకుంటారు. విష్ణుమూర్తికి అంకితం చేసిన ఈ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది. తొలి ఏకాదశి నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకూ లక్ష్మీ ్మ వల్లభుడు నాలుగు నెలలపాటు క్షీ రసాగరంలో శేషతల్పంపై యోగ నిద్రలోకి జారుకుంటాడు. దీంతో చాతుర్మాసం ప్రారంభమవుతుంది. సూర్యభగవానుడు ఉత్తరాయణం నుంచి దక్షి ణాయనంలోకి ప్రవేశిస్తాడు. గాంధీనగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పారాయణ పూజలు నిర్వహించారు.

## కుమ్మరి సంఘం అభివృద్ధే మా లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త

:కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృష చేస్తామని జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో ఆదివారం జిల్లా కుమ్మరి సంగం ఆధ్వర్యంలో కుమ్మరి సంగం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్,సభ్యులు గుమ్మడి రమేష్, చిన్నగారి కృష్ణలు హాజరై నూతన మండల కన్వీనర్ గా సిలివేరు నరసింహ, కోకన్వీనర్ లుగా ఎదునూరి నరేష్, కొయ్యడ లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ, దొమ్మాటి శ్రీశైలం, తాడూరి సత్యం, సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్, తాడూరి పాండు, తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, తాడూరి గణేష్, తాడూరి రాజ్ కుమార్, గుమ్మడెల్లి భాస్కర్, తాడూరి సత్యనారాయణ, గంగదారి జంగయ్య, తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం అభివృద్ధే మా లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త

:కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృష చేస్తామని జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో ఆదివారం జిల్లా కుమ్మరి సంగం ఆధ్వర్యంలో కుమ్మరి సంగం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్,సభ్యులు గుమ్మడి రమేష్, చిన్నగారి కృష్ణలు హాజరై నూతన మండల కన్వీనర్ గా సిలివేరు నరసింహ, కోకన్వీనర్ లుగా ఎదునూరి నరేష్, కొయ్యడ లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ, దొమ్మాటి శ్రీశైలం, తాడూరి సత్యం, సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్, తాడూరి పాండు, తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, తాడూరి గణేష్, తాడూరి రాజ్ కుమార్, గుమ్మడెల్లి భాస్కర్, తాడూరి సత్యనారాయణ, గంగదారి జంగయ్య, తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త



:డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 124 వ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేశ్ అధ్యక్షతన శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మహిళలు వేసి నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగిన మహోన్నత వ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్. కోశాధికారి నాగరాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, నాయకులు దేవేందర్ యాదవ్, రాజేష్, శ్రీనివాస్ చారి, నర్సింలు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, శ్రీనివాస్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి ని కలిసిన నాయకులు

బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వాకిటి రామకృష్ణారెడ్డి ని ఆదివారం మండల నాయకులు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాకిటి రామకృష్ణ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ కవాడపు శివ రెడ్డి, మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, కడెం సాయిలు, సోమారం శంకర్, టీజీ జస్వంత్ సింగ్, తంతరపల్లి రామచందర్ గౌడ్, కందాడి బాల్ రెడ్డి, బొబ్బిలి ఆంజనేయులు, దొడ్డి జంగయ్య, కనక బోయిన రాజమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం, ఒకే చట్టం ఉండాలన్నదే ముఖర్జీ లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త

:శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాంలు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ నహి చలిగే అని నినదించి కాశ్మీర్ యొక్క ప్రత్యేక ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించరని, జనసంఘ్ ప్రారంభించి మొదటిసారి ముగ్గురు పోటీ చేయగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ గెలుపొందారని విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ముఖర్జీ దేశ మహోన్నతమైన వ్యక్తులలో ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్వి శ్రీనివాస్ గౌడ్, పాదరాజు ఉమా శంకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, రత్నపురం శ్రీశైలం, తాడూరి బాల శంకర్, కిషన్ జి, మల్లారెడ్డిపాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌లో జీవ మనుగడ సాధ్యం

- కోల్ బెల్ట్ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి అవసరం
- సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సింగరేణి ఆర్జీ 1లో పర్యావరణ
- పరిరక్షణలో భాగంగా వన మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:





పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌లో జీవ మనుగడ సాధ్యమని, సింగరేణి విరివిగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో కృషి చేస్తుందని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం అన్నారు. సింగరేణి ఆర్జీ 1లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన ఓసిపి 5 సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిల్టర్ బెడ్ సమీపాన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం హాజరై వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించటం గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ మొక్కలు మానవాళికి, ఈ దరిత్రికి ప్రాణవాయువు అని, మొక్కల్ని నాటడమే కాకుండా వాటిని పరిరక్షి ంచడం వలన భావితరాలకు ఎంతో మేలు చేసిన వారమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి జీవితంలో ఒక భాగంగా మొక్కలు నాటు కార్యక్రమాలు చేపట్టాలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షి ంచాలని తెలిపారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ సమతుల్యత పెంచిన వారమవుతామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం వారు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని పరిరక్షి స్తున్నారని ప్రత్యేకంగా అభినందిచారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.


ఈ సందర్భంగా జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ వన మహోత్సవం చాలా గొప్ప కార్యక్రమం అని, దానిని ప్రోత్సహించుటకు సింగరేణి సిఅండ్ఎండి వన మహోత్సవ యజ్ఞంలో అంకుటిత దీక్షతో ఇప్పటి వరకు 19,570 మొక్కలను నాటడం గొప్ప సంకల్పమని, ఎవరు చేయలేని ఈ మహత్కార్యం చేయడం చరిత్రలో లిఖించబడుతుందని తెలిపారు. ఇండియన్ హిస్టరీలో ఒక సివిల్ సర్వెంట్ అయి ఉండి మట్టిలో నడుస్తూ స్వయంగా మొక్కలను నాటిన చరిత్ర ఎక్కడ లేదని, వారు ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని 2019లో స్టార్ట్ చేసి, ఇప్పటి వరకు సుమారు 40 చిట్టి అడవులను స్వయంగా సృష్టించడం జరిగిందని, ఇప్పుడు ఏపుగా పెరిగి అడవులను తలపిస్తూ అనేక జీవరాసులు, పక్షులకు ఆవాస కేంద్రాలుగా మారడమే కాకుండా సింగరేణి ఏరియాలో జీవవైవిద్యాన్ని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సింగరేణి వాసులకు ఆక్సిజన్ ఇచ్చే కేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమం చేపట్టిన సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ట్రీ మ్యానన్ ఆఫ్ తెలంగాణ అవార్డుతో సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షుడు బి.మల్లేష్, ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి, ఆరెల్లి పోశం, సీనియర్ పర్సనల్ అధికారులు నాగుల వేణు, హనుమంత రావు తదితరులున్నారు.

# ప్రభుత్వం మత్స్యకారులకు చేప విత్తనాలు కాకుండా డబ్బులు అందజేయాలి

## సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

## రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మత్స్యకారులకు చేప విత్తనాలు అందిస్తుండగా అవి సక్రమంగా అందడం లేదని విత్తనాలు కాకుండా వాటికి సంబంధించిన డబ్బులు నేరుగా మత్స్యకారులకి అందజేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల వృత్తిపై ఆధారపడిన మత్స్యకారులను వృత్తిపరంగా ప్రోత్సహించుటలో భాగంగా ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ పరిధిలో ఉన్న చెరువులు కుంటల విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకొని అట్టి చెరువులు కుంటలలో ప్రభుత్వపరంగా చేపల విత్తనం పంపిణీ చేపట్టుతూ మత్స్యకారులను వృత్తిపరంగా ప్రోత్సహించాలని భావిస్తున్న వాస్తవంగా ఇట్టి చేపల విత్తన పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా చేపల విత్తనం సమకూర్చుటకు స్వయంగా ప్రభుత్వపరంగా విత్తన కేంద్రాలు లేకపోవుటతో టెండర్ ప్రక్రియ ద్వారా తెలంగాణ ఆంధ్ర ప్రాంతం నుండి కూడా చేపల విత్తనం సమకూర్చుకొని పంపిణీ చేయటం జరుతున్నది ఈ చేపల విత్తనం సప్లై టెండర్ పంపిణీ రవాణా కార్యక్రమం అంత చేపట్టుటకు ప్రతి సంవత్సరం దాదాపు డిసెంబర్ మాసము వరకు ప్రక్రియ కొనసాగుతుండటం జరుగుతున్నది. ఇట్టి చేపల విత్తనం పంపిణీలో జాప్యం అవుతుండటంతో, సాధారణంగా మత్స్యకారులు వారి చెరువులు, కుంటలలో సాధారణంగా జులై ఆగస్టు మాసాలలోనే వారే స్వయంగా చేపల విత్తనం కొనుగోలు ద్వారా సమకూర్చుకొని చేపల పెంపునకు కార్యక్రమం చేపట్టు జరుగుతున్నది వాస్తవంగా, టెండర్ ప్రక్రియతో, ఏ కాంట్రాక్టర్ అయినా వాళ్ల స్వలాభం లేకుండ ఎవరు కూడా, చేపల రవాణా పంపిణీలో పాల్గొనే అవకాశముందని కావున ఈ ప్రక్రియలో మధ్య దళారుల పాత్రలను తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించదలుచుకున్న చేపల విత్తన రాయితీ ప్రత్యక్షంగా వారి అనుభవంలో ఉన్నటువంటి చెరువులు కుంటల విస్తీర్ణాన్ని పరిణగలోకి తీసుకొని చేపల విత్తనానికి సరిపడు రాయితీ పూర్తి స్థాయిలో నగదు రూపేణా కల్పించకలిగినచో మత్స్యకారులకు, పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించే కార్యక్రమం అమలుతోపాటు, సరైన సమయంలో అనగా జూలై మాసం చివరిలోగా ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ లకు అన్నింటికి వారి వారి చెరువుల, కుంటల విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని, నగదు రూపేణా ఆర్థిక సహాయం అందించినచో ఆశించిన ప్రయోజనం సమకూర్చిన వాళ్లము కాగలము, కావున తగు నిర్ణయం సత్వరమే తీసుకొని, మత్స్యకారులను ఆదుకోగలరని కోరారు

## ఎఐసిసి జనరల్ సెక్రటరీ గోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:


ఎఐసిసి జనరల్ సెక్రటరీ కే సి వేణుగోపాల్ తో గాంధీ భవన్ లో కలిసిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మరియు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకువెళ్లాలని జీవన్ రెడ్డి కి సూచించిన కే సి వేణుగోపాల్



# భారత దేశం సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

- చతుర్వేద స్మార్త పరీక్షలు వేములవాడలో నిర్వహించడం హర్షణీయం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఉత్తీర్ణత సాధించిన వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త:





భారత దేశం సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోనే ఇతర దేశాలు ఆచరిస్తున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు నిర్వహించిన చతుర్వేద స్మార్త పరీక్షలు ముగిశాయి. ఈ పరీక్షల్లో 157 మంది వేద పండిత విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వేద పండిత విద్యార్థుల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై పట్టాలు పంపిణీ చేశారు. పరీక్షలు నిర్వహించిన వేద పండితులకు ఘన సన్మానం చేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముందుగా తొలి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహంచే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణలోని వేములవాడలో ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. పట్టాలు పొందుతున్న వేద పండిత విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఫైల్ నెం: 08 కమలాపూర్ 06

## భీరన్న బోనాల వేడుకలో పాల్గొన్న ఈటల

### - పలు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం

కమలాపూర్, ప్రభాత వార్త:

మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ కమలాపూర్ మండలంలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన గూడూరు గ్రామంలో జరిగిన కురుమ భీరన్న బోనాల వేడుకల్లో పాల్గొని భీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన పర్యటనలో భాగంగా శ్రీరాములపల్లి గ్రామంలో దేశిని సదానందం తండ్రి మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే విధంగా గూడూరు గ్రామంలో కుక్కల భద్రయ్య కూతురు రేణుశ్రీ మరణించగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జక్కు నారాయణ గౌడ్ తల్లి జక్కు సమ్మమ్మ మరణించగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయనతో పాటు బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ బఫూన్ మాటలు మానుకో

## సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




కేటీఆర్ బఫున్ మాటలు మానుకోవాలని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో నాలుగు స్తంభాలాట నడుస్తుందని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అని చెప్పుకుంటున్నావు కానీ కవిత కాదంటున్నదని అన్నారు . ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రజలందరూ బొంద పెట్టారని , కేటీఆర్ ఆ బొందలో నుండి బయటకు రాలేదన్నారు . తెలంగాణకు కెసిఆర్ ఏం చేశాడో నిరుద్యోగ భృతి, దళితుడిని సీఎం, దళితులకు మూడెకరాలు, ప్రభుత్వ పాఠశాల ఎన్ని మూసివేశారు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. గిరిజనాలకు విద్య అందకుండా పాఠశాలలు మూసివేయడం జరిగిందన్నారు . సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ విమర్శించే స్థాయి కాదని అన్నారు. ప్రతిపక్ష హోదాలో కెసిఆర్ మాట్లాడలే కానీ నీకు ఎలాంటి అర్హత లేదన్నారు. కేసీఆర్ ఒక దారి, కేటీఆర్ మరో దారి , హరీష్ రావు ఇంకో దారి, కవితకు మరో దారి బిఆర్ఎస్ పార్టీలో నలుగురిలో ఎవరికి వారే ఉన్నారన్నారు. గొర్రెల పెంపకం లో ఎంత అవినీతి జరిగిందో తెలుసుకోమన్నారు. మరోసారి సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శిస్తే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి బాలరాజు, స్వరూప, మడుపు శ్రీదేవి, కాముని వనిత, శ్రీకాంత్, తదితరులు నాయకులు పాల్గొన్నారు

## కరీంనగర్ వార్త



## డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్,ప్రభాతవార్త:



దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, దళిత సంఘం నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గసిగంటి సంపత్, కొండ్ర శంకర్, సురేష్, ఆంజనేయులు, నందగిరి రమేష్, ప్రేమ్ కుమార్, నరసయ్య, రామస్వామి, శ్యాం సాన్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముల్కనూర్‌లో మంచి నీటికి కట కట

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లోని నాల్గవ వార్డులో గత కొన్ని నెలల నుండి మంచి నీటి సరఫరా జరగడం లేదని మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో శనివారం రోజున నిరసన వ్యక్తం చేశారు. నల్లా నీరు కానీ, మిషన్ భగీరథ నీరు కానీ రావడం లేదని తమ వార్డును పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. తాత్కాలికంగా వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది స్పందించి నీటిని అందించారు. తమకు శాశ్వత పరిష్కారం చూపాలని లేదంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మహిళలు అంటున్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం విఠలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయంలో 24గంటలు అఖండ భజన కార్యక్రమం జరుగుతోంది. ఏకాదశి సందర్భంగా స్వామివారిని 30వేల పైచిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి**

మానకొండూర్,ప్రభాతవార్త:



అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహానీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ అని మానకొండూరు మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి అన్నారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివారణ అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశ చరిత్రలోనే 30 సంవత్సరాలు వివిధ శాఖలో కేంద్ర మంత్రిగా డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ సేవలందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరికి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు కోండ్ర సురేష్, మండల నాయకులు గుడాల మహేందర్, ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా అధ్యక్షుడికి మున్నూరు కాపుల సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పట్టణానికి చెందిన రాచకొండ యాదగిరి బాబు ను మున్నూరు కాపు దుబ్బ వాడ సంఘం సభ్యులు పట్టణంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు తోట ప్రసాద్,దోనికేల నవీన్,దోమకొండ రమేష్, ఆగ సురేష్,ఉసికేల లక్ష్మణ్,తోట శివకుమార్,జైపాల్,జంగిటి గంగా ధర్,గోల్కొండ నాగరాజు, గుర్రాల రాజేష్,నునుగొండ చంద్రమోహన్, దికొండా చంద్రశేఖర్,దుమ్మటీ శంకర్,షేర్ వేణు,రామ్ రెడ్డి,రాజు,కిషన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం

ముత్తారం, ప్రభాతవార్త.



అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎసీ ్స సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం అన్నారు. ఆదివారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు 49వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన కృషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ముత్తారం మండల ఉపాధ్యక్షుడు జక్కుల సాయి గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్‌తోపాటు పలువరు నాయకులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్.. ఎస్సి హాస్టల్స్‌లో ప్రవేశాలు ప్రారంభం

### సాంఘీక సంక్షేమ అధికారి విజయపాల్ రెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని ఎస్సి ప్రభుత్వ వసతి గృహాలలో 2025-26 విద్యాసంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని సోషల్ వెల్ఫేర్ సాంఘీక సంక్షేమ అధికారి యం విజయపాల్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో ప్రీ మెట్రిక్ హాస్టల్స్, 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హుజురాబాద్‌లో బాలురు 71, బాలికలు 78, జమ్మికుంటలో బాలురు 35, బాలికలు 82, వావిలాలలో బాలురు 88. వీణవంకలో బాలురు 70, రేకొండలో బాలురు 77, చిగురుమామడిలో బాలురు 81, నుస్తులాపూర్‌లో బాలురు 72, ఇందుర్తిలో బాలురు 78, తిమ్మాపూర్‌లో బాలికలు 215, పోస్టుమెట్రిక్ హాస్టల్స్ ఇంటర్, డిగ్రీ ఇతర విద్య హుజురాబాద్‌లో బాలురు 170, జమ్మికుంటలో బాలికలు 130 సీట్లు ఖాళీగా ఉన్నాయని, అర్హత కల్గిన విద్యార్థులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సోషల్ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ హాస్టల్స్‌లో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు.. ఉచిత భోజన వసతి, నోట్‌బుక్స్, నాలుగు జతల దుస్తులు, బెడిషీట్స్, కార్పెట్స్, షూస్, స్కూల్ బ్యాగులు, స్టడీ మెటిరీయల్, బంకర్ బెడ్స్, ప్లేట్, గ్లాసు, ట్రంక్ పెట్టే, దుప్పట్లు పరుపు, దిండు, స్పోర్ట్స్ షూ, స్కూల్ షూ లాంటి వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని ప్రతి విద్యార్థి బాలురకు 150-200 రూపాయలు, బాలికలకు 175-275 వరకు కాస్మోటిక్ చార్జీలు ప్రతి నెల చెల్లించడం జరుగుతుందన్నారు. హాస్టల్స్‌లో వసతి సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం మెనూ ప్రకారం రాగిజావ, పాలు, పండ్లు, టిఫిన్, సాయంత్రం స్నాక్స్, వారంలో రెండు సార్లు చికెన్ లేదా భగరా అన్నం, సాయంత్రం ఆకుకురలు, కాయ గూరలు, పప్పు, మజ్జిగ, ఉడికించిన గుడ్డు వంటివి అందించడం జరుగుతుందన్నారు.

**విద్యా ఇతర అవకాశాలు..**

పదోవ తరగతి విద్యార్థులు సైన్స్, గణితం, ఆంగ్లం, హిందీ సబ్జెక్టుల్లో ప్రత్యేక కోచింగ్, స్టడీ మెటిరియల్ అందించడం జరుగుతుందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా సామాగ్రి, టివీ వసతి, ఉచిత విజ్ఞాన విహార యాత్రలు అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు దరఖాస్తుతో పాటు నాలుగు పాస్‌ఫోటోలు, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనోఫయిడ్ స్టడీ సర్టిఫికెట్ (ఒరిజనల్), ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లను దరఖాస్తుకు జతచేయాలని డివిజన్ సోషల్ వెల్ఫేర్ అధికారి యం విజయపాల్ రెడ్డి తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9399957766 నెంబర్‌కు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## గూడూరులో ఘనంగా భీరన్న బోనాల వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో భీరన్న బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కురుమ మహిళలు తమ ఇళ్ల నుండి బోనాలు (నైవేద్యాలు) తీసుకుని వచ్చి డబ్బు చప్పులు, డోలు వాయిద్యాల మధ్య శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, నృత్యకారులతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న తర్వాత కురుమ మహిళలు భీరన్న దేవతలకు నైవేద్యాలు సమర్పించి కోరిన కోరికలు తీర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, మహిళలు, పిల్లలు, ఇతరులు పాల్గొన్నారు. భీరన్న బోనాలు సందర్భంగా గూడూరు గ్రామంలో సందడి కనిపించింది. ప్రజలు తమ దేవతలను పూజించి వారి ఆశీస్సులు పొందడానికి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక గ్రామంలోని సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతి బింబిస్తుంది. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ మతపరమైన, సాంస్కృతిక విశ్వాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా భీరప్ప బోనాలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ఆదివారం అంగరంగా వైభవంగా భీరప్ప బోనాల వేడుకలు నిర్వహించారు. గొల్ల కురుమ కులస్తులు డప్పు చప్పుళ్ళతో పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి బోనాలు అర్పించి నైవేద్యం సమర్పించారు. భీరప్ప దేవాలయం చేరుకుని చలోజి చేతుల మీదగా మొక్కులు అర్పించి గొర్రె పొడేళ్ళను కోసి బోనాలను అర్పించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ భీరప్ప దేవుని కుల దైవంగా పూజిస్తూ ఏకాదశి రోజున భీరప్పకు మొదట పండగల బోనాలు అర్పిస్తామని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండేలా మమ్మల్ని చల్లగా చూడాలని ఆ దేవుని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులస్తులు, కులపెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మర్రిపల్లిగూడెం గ్రామానికి తీరని లోటు.... మాదాడి రవీందర్ రెడ్డి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదాడి రవీందర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసి, గ్రామంలోని యువకుల విద్యా, ఉపాధి అవకాశాల కోసం సొంత ఖర్చులతో గ్రంథాలయం నిర్మించారు. మాదాడి రవీందర్ రెడ్డి 1992 నుండి 1997 వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ గా ఎన్నికై గ్రామంలోని కాలువల అభివృద్ధి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి విశేష కృషి చేశారు. ఆయన సేవా దృక్పథానికి, మంచికి మారుపేరుగా నిలిచిన మాదాడి రవీందర్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని గ్రామస్తులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నారు.

## హుజురాబాద్ లో ఘనంగా భీరన్న బోనాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో సిర్సపల్లి క్రాస్ రోడ్ లో గల భీరన్న దేవాలయంలో ఆదివారం యాదవ కులస్తులు భీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు. తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని యాదవులు పట్టణంలోని యాదవ నగర్ నుండి సిర్సపల్లి క్రాస్ రోడ్డులో గల భీరన్న దేవాలయంకు మహిళలు తలపై బోనాలు పెట్టుకుని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం భీరన్న దేవుడికి సాంప్రదాయం ప్రకారం బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించి ఈ సందర్భంగా తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బత్తుల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భాషబోయిన చిన్న రవి, కార్యవర్గ సభ్యులు సింగరేణి రవి, గండ్రకోట సారయ్య, గాదం స్వరూప, మక్కపల్లి కుమార్ స్వామి, భాషబోయిన చిన్న శ్రీనివాస్, భాషబోయిన రవి, ఓదెలు, రవి, మొండయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



మత సామరస్యానికి ప్రతీక మొహరం పండగ. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా అన్ని కులాలు, మతాలవారు సోదర భావంతో కలిసి మెలిసి మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా పీరీలను ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భక్తి భావంతో పీరీలకు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ జయంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకుడని, విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత, దేశం కోసం జీవించారని, దేశం కోసం మరణించిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన జీవించి ఉన్నంతకాలం సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, కో కన్వీనర్ బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, నాయకులు యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, సబ్బని రమేష్, మొలుగురి నాగరాజు, ఇలాసాగరం వీరస్వామి, గంట సంపత్, కొండల్ రెడ్డి, చత్తర్ సింగ్, అపర్ణ, శివ కృష్ణ, నగేష్, రాము, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో కోటి పుష్ప తులసి అర్చన



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర పద్మావతి ఆలయంలో ఏకాదశి సందర్భంగా ఆదివారం కోటి పుష్ప తులసి అర్చన ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయంలో ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి దర్శనానికి తులసి అర్చన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శించుకున్నారు, కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మరాఠీ సత్తయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

# మహిళా కార్మికులపై వేధింపులను మానుకోవాలి

◆ ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

◆ ఎఫ్‌బిఎస్ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్‌లలో చెత్త బండ్లపై పని చేస్తున్న మహిళా కార్మికులను కొంత మంది డ్రైవర్‌లు, ఒకరిద్దరు సూపర్ వైజర్లు అగౌరవ పరిచే విధంగా వేధింపులకు గురిచేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారు తమ విధానాలను మానుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. ఆదివారం చెత్త బండ్లపై పని చేస్తున్న మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గోదావరిఖని గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ జీవన భృతి కోసం ఏండ్ల నుండి చాలీచాలని జీతాలతో పని చేస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళా కార్మికులను వారిపైన పని చేస్తున్న కొంత మంది సిబ్బంది అగౌరవ పరిచే విధంగా సూటిపోటి మాటలు అంటూ వారిని మానసికంగా వేధింపులకు గురిచేస్తుంటే కొంత మంది అధికారులు తెలిసి కూడా వారిని మందలించాల్సిందిపై రాక్షసానందం పొందుతున్నారని ఆయన ఆరోపించారు. విధుల్లో ఉన్న



మహిళా కార్మికులను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను గాని, కార్మికులను గాని అగౌరవ పరిచే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి అండగా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో నగర పాలక సంస్థ అధికారులు మహిళా ఉద్యోగులను గాని, కార్మికులను గాని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు.

# జీవో ప్రతులను దహనం చేసి సిఐటియు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ విడుదల చేసిన జీవో ఆర్టీ నెంబర్ 282ను రద్దు చేయాలని సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ జీవో ప్రతులను ఆదివారం దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి మాట్లాడుతూ ఓవైపు కార్మికుల హక్కులను హరిస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు అవకాశం కల్పించే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు జరుగుతూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం అవుతున్న ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుగా నరేంద్ర మోడీ తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ల ఆచరణకు రాకముందే అతి ఉత్సాహంతో ప్రజాపాలన చేస్తున్న అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైన జీవోను తేవడాన్ని కార్మిక వర్గం మొత్తం ఖండిస్తున్నదని అన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఏరియా కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు పి.నాగలక్ష్మి, ఈదునూరు భూమయ్య, అక్కపాక శంకర్, టి.రవీందర్, సునీత, బి.అర్జున్, లక్ష్మయ్య, ఆర్.వీరయ్య, సిహెచ్.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు, శిష్యుల బంధాన్ని తెలియపర్చిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచంలో అత్యంత విలువ గల గురువు, శిష్యుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి కొనియాడారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏకలవ్య జయంతి వేడుకలను తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటాయించి ఏకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు లోకిని శారద, నాయకులు మానుపాటి సంపత్, రేవెల్లి శీనయ్య, రేవెల్లి సుమన్, మానుపాటి ఆంజనేయులు, మానుపాటి వెంకటేష్, అల్లెపు ఆంజనేయులు, లోకిని సది, రేవెల్లి సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి డీజీ పాఠశాలలో వృక్షాబంధన్ వేడుకలు

నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త

పట్టణంలోని గీతాంజలి డీజీ ప్రైమరీ పాఠశాల యందు వృక్షాబంధన్





వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులందరు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత అందరు చెట్లను పెంచాలి వాటిని సంరక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా 5వ తరగతి విద్యార్థులందరు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తానని చెప్పి ప్రతిజ్ఞ చేసి దానికి రాఖీని కట్టారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మిధుత్, సౌజన్యరావు, పీఈటీలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

# కార్పొరేట్లకు అధిక లాభాలు కట్టబెట్టే ప్రయత్నమే జీవో నెంబర్ 282

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శ్రమ శక్తిని దోచి కార్పొరేట్లకు అధిక లాభాలు కట్టబెట్టే ప్రయత్నమే జీవో నెంబర్ 282 అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 282 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని 10గంటలుగా మారుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 282ను విడుదల చేశాయని, వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఒట్లతో గద్దెనెక్కి బహుళ జాతి కంపెనీల యజమానులకు లోబడి ఈ దేశంలో నూటికి 80 శాతం మంది శ్రమను నమ్ముకున్న వ్యక్తులను మన దేశ పాలకులు ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకునేది పోయి, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వాలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జీవో నెంబర్ 282 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని. లేని పక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగపల్లి నరేష్, ముస్తాఫా, బొంకూరి సాగర్, పల్లె రవి, చంద్రయ్య, కుమ్మరి నవీన్, మధు తదితరులున్నారు.

# సిసి రోడ్డు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాకలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తెలిపారు. డివిజన్‌లో సిసి రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, వర్షాకాలంలో వీధుల్లోని రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే టియుఎఫ్‌ఐడిసి ద్వారా రూ.30లక్షల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరుగుతుందని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, శ్రీకాంత్, తూటి శ్రీను తదితరులున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం



**చొప్పదండి ప్రభాతవార్త,** జులై 9 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో కార్మికుల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించగా సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సంపాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం సరికాదన్నారు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్సు తీసుకువచ్చి అమలుకు ప్రయత్నం చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం ఎలిగేటి కృష్ణ హరి అధ్యక్షతన నిర్వహించగా దూస నరసింహ ఎలిగేటి వెంకటేశం అనుమల్లా వీరభత్తిని మురళిశంకరయ్య గోనే రాజేష్ మహేష్ ను బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



నెహ్రూయువ కేంద్రం,నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ అమ్మిరి శెట్టి రత్నాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత అని అన్నారు. బ్రిటిష్ వారు భారత దేశాన్ని చీల్చి పాకిస్తాన్ ఏర్పాటు చేస్తే, పాకిస్తాన్ పుట్టక ముందే దాన్ని చీల్చిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుండేటివెంకటరమణ అనిల్ సర్ ,చల్లా అనూష్ ,జాగిరి రాజేందర్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

## నిరుపేద ఒంటరి మహిళ గజ్జల లక్ష్మికి ఉచిత కుట్టుమిషన్ పంపిణీ

రామడుగు ప్రభాతవార్త,



మండల పరిధిలోని వన్నారం గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ గజ్జల లక్షి ్మ కి హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ చింతల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాట్లాడుతూ, నిరుపేద ఒంటరి మహిళకు కుట్టుమిషన్ అందజేసినందుకు ఫౌండేషన్‌కు చింతల శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వన్నారం గ్రామంలో ఇదివరకూ కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నో పేద కుటుంబాలకు సహాయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ సుధాగోని రాజు, మాజీ ఉప సర్పంచ్ గుంట ఓం ప్రకాష్, చిట్కూరు శ్రీనివాస్, పెంటి రాజమోళి, గజ్జల అంజయ్య, గుంట అజయ్, వేములవాడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథకాలను సాధించిన విద్యార్థులను సన్మానించిన ఆరేల్లి చంద్రశేఖర్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని పలువురు విద్యార్థులు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్లో నిర్వహించిన జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొని బంగారు పథకాలు సాధించడంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడ కరేటే రంగాలలో ఆసక్తిని చూపాలని సూచించారు శిక్షణ ఇచ్చిన కోచ్ శ్రీ గాద సంతోషును ప్రత్యేకంగా అభినందించారు

## రక్త దానం చేసిన యువకులు

చొప్పదండి ప్రభాతవార్త,



అత్యవసర పరిస్థితుల్లో చొప్పదండి పట్టణం కు చెందిన కె. సుభాష్ కి నగునూరులోని ప్రతిమ హాస్పిటల్ లో హార్ట్ బైపాస్ సర్జరీ కోసం రక్తం అవసరం ఉందని తెలుపగా లయన్స్ క్లబ్ చొప్పదండి సభ్యులు మాడూరి శ్రీనివాస్, తాటిపెల్లి అంజయ్య స్పందించి దూస రాము, తాటిపెల్లి మణి సాయి ద్వారా రక్తదానం చేయించారు ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన వారికి క్లబ్ కార్యవర్గం, సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, తాటి పెల్లి అంజయ్య, దూసరాము పాల్గొన్నారు.

## 55 ఏళ్లుగా ప్రతీ యేటా కొనసాగుతున్న అఖండ భజన సంకీర్తనలు

### పోటా పోటీగా భక్తి పాటల ఆలాపన

**గంగాధర, ప్రభాత వార్త..**గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని శ్రీ



వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో జరిగిన 24 గంటల అఖండ భజన సంకీర్తనలు ప్రజలను అలరించాయి. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అఖండ భజన సంక్తీన కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. గర్శకుర్తి గ్రామ భజన మండలీల భజన పాటలతోపాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భజన మండలి సభ్యులు సిని, జానపద బానిలో ఆలపించిన భక్తి గీతాలు రక్తికట్టించాయి. తొలి ఏకాదశి పర్వదినమైన ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన అఖండ సంకీర్తన భజన కార్యక్రమాలు సోమవారం ఉదయం వరకు కొనసాగనున్నాయి. గర్శకుర్తి, కరీంనగర్, కొత్తపల్లి, పూడూరు, చొప్పదండి, ఉప్పరమల్యాలతోపాటు పలు ప్రాంతాల నుండి వచ్చిన భజన మండలీల భజనపరులు పాడిన భక్తి పాటలు ప్రజలను ఎంతగానో అలరించాయి. ప్రతీ యేటా తొలి ఏకాదశిని పురస్కరించుకుని 24 గంటలపాటు జరిగే ఈ అఖండ భజన సంకీర్తనలు గత 55 ఏళ్లుగా జరుగుతున్నాయని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు, గ్రామ శివరామకృష్ణ భజన మండలి అధ్యక్షుడు కేశవరాజు చంద్రమోళి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామం లోని ప్రజలు భక్తులు అధిక పాల్గొన్నారు




## మల్యాల లో బాబు జగ్జీవన్ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల క్రాస్ రోడ్ వద్ద ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలవాల సంజీవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నాయకులు మల్యాల ఈశ్వర్ మారంపల్లి గంగాధర్ ,మిలిటరీ శ్రీనివాస్, సైదలు అంజయ్య, తడగొండ శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

మల్యాల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటా ని పూలమాలలు వేసిన అనంతరం పార్టీ కార్యాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమం లో బలవంతపూర్ మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకట స్వామి యాదవ్. నాయకులు బొట్ల ప్రసాద్. కటకం లత. డబ్బు గోవర్ధన్ రెడ్డి. నక్క ఆనందం. జనగం రాములు. రుత్త కిషన్. బండారి రాజు. ముత్యాల మధు. కటకం హర్షవర్ధన్. నల్ల జీవన్ రెడ్డి. జిల్లాల రమేష్. మేదరి ప్రభాకర్. ముద్దమల్ల స్వామి. డానియల్. దేవరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

గంగాధర,ప్రభాత వార్త..



మండల కేంద్రంలో ఆదివారం రోజున అనగారిన వర్గాల కోసం కృషి చేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని గంగాధర మండల కేంద్రంలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గంగాధర ప్రవీణ్, తొందుర్తి చంద్రశేఖర్, లింగాల దుర్గయ్య, మాజీ సర్పంచ్ తాళ్ల స్వామి, దోమకొండ మల్లయ్య, చిలుమూల రాజయ్య, సంజీవ్ బిజిగిరి కొండయ్య, గంగాధర రవి గంగాధర కొమరయ్య, యువ నాయకులు కోడి చంద్రశేఖర్, లక్కం అజయ్, తాళ్ల రాజశేఖర్, ద్యావా శ్రీనివాస్, హస్తాపురం వెంకటేష్, సురేష్, శనిగారపు వెంకటేష్ పాల్గొన్నారు

# ఘనంగా మొహరం వేడుకలు

చందుర్తి జులై 6 ప్రభాతవార్త:



చందుర్తి మండలం లో మొహరం పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, బండపల్లి గ్రామంలో బావుసాయి పేట గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు పీ రిలను నెలకొల్పి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామంలో ఊరేగిన పీరిలకు భక్తులు స్వాగతం పలికారు, అలాగే మిగతా గ్రామాల్లో కూడా మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి, ఆదివారం రాత్రి డప్పు చప్పుల మధ్య పీరిలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తిలో మహిళకు డెంగ్యూ

ప్రభాతవార్త-కొనరావుపేట:



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో డెంగ్యూ విజృంభిస్తుంది గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి అనే మహిళకు గత కొన్ని రోజులుగా విష జ్వరం రావడంతో వేములవాడ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్సకు వెళ్లగా అక్కడ డాక్టర్లు డెంగ్యూ జ్వరం వచ్చినట్టు నిర్ధారించారని కుటుంబీకులు తెలిపారు గ్రామంలో విష జ్వరాలు సోకకుండా వైద్యులు పర్యవేక్షి ంచాలని పారిశుద్ధతలో పించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

## -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్

నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త

ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు.శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్షిప్స్ 8000కోట్ల బకాయిలను విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫీజు రియంబర్మెంట్,స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అద ఎవరి భిక్ష కాదని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధిస్తుందని అన్నారు.గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పైస గణేష్, బానోతు వినోద్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వై కార్తీక్, తరుణ్, తరుణ్‌కిరణ్, కిషోర్, సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును ఆయన నివాసంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావుకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని అందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రాత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూడు దశాబ్దాల కాలంగా ప్రజాసేవలో ముందుండి వేలాది మందికి ఉచితంగా కండిచూపు నుంచి జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మీరు ప్రజా సంక్షేమం కోసం మరింత ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో మరింత పని చేస్తానని అందుకోసం నన్ను నమ్మి నన్ను గెలిపించిన నా ప్రజల ఆశీర్వాదం అనుక్షణం నా వెంట ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# జల్సాలకు అలవాటు పడ్డ దొంగల ముఠా అరెస్టు

నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త




డివిజన్‌లోని పలు గ్రామాలలో తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను నర్సంపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ వెల్లడించారు. దొంగతనానికి పాల్పడిన వారితో మొత్తం 7గురు ఉండగా ఆరుగురిని అరెస్టు చేశామని మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాలకు ఖానాపురం మండలానికి చెందిన కొమ్ముర్రి రాజేష్ ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపారు. అతనితో పాటు నర్సంపేట కుమ్మరికుంట కాలనికి చెందిన వల్లెంకి అక్షయ్‌కుమార్, స్నేహనగర్‌కు చెందిన జట్టి అక్షయ్, ఇదే కాలనికి చెందిన నిరుపెల్లి సాయిరామ్, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన మాంకాల ఉదయ్, ఖానాపురం మండలం బేకులతండాకు చెందిన ఎండి.సుభానిలను అరెస్టు చేయగా నర్సంపేటకు చెందిన అలువాల విపిన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరు పగటి సమయాలలో స్కూటిబండిపై తిరిగి తాలం వేసిన ఇండ్లను గమణించి రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడే వారన్నారు. వీరి నుంచి 13 తులాల బంగారం, 30 తలాల వెండి నగలు రూ.2వేల నగదు స్వాధీనం చేసుకున్నామన దొంగలించిన సొత్తు విలువ రూ.19లక్షల 20వేలు ఉంటుందన్నారు. అదేవిధంగా వీరి నుండి ఒక ఆటో, యమహా బండి, టివిఎస్ స్కూటి, ఒక ల్యాప్‌టాప్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు రాత్రి వేళల్లో ఇంట్లో ఎవరు లేనిది చూసి ఇంట్లో చొరబడి బీరువా తాలాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు. డీసీపీతో స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐలు రఘుపతిరెడ్డి, సాయిరమణ, ఎస్ఐలు గూడ అరుణ్, రవికుమార్‌లు ఉన్నారు. దొంగలను పట్టుకోవడంలో చొరవ చూపిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు ఇచ్చారు.

వేములవాడ వార్త

# రామన్నపేటలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చందుర్తి జులై 6 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ సర్పంచి దుమ్ము అంజయ్య ఆదివారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు, క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు, క్రీడాకారులకు మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమా టీ షర్టులను పంపిణీ చేశారు, దుమ్ము ఆనంద్ క్రీడలకు ఆర్థిక సాయం, మెమొంటోలను అందజేశారు, ఈ కార్యక్రమంలో యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చందుర్తి జులై 6 ప్రభాతవార్త:





భరతమాత ముద్దుబిడ్డ, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజయేందర్ చందుర్తి మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు, శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు హనుమయ్యా చారి, మర్రి మల్లేశం మొత్కుపల్లి రాజశేఖర్, బోరుగాయ తిరుపతి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, చింత కుంట శ్రీనివాస్, తోట శంకర్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుని సమ్మతి లేకుండా ప్రకటించిన కమిటీలు చెల్లవు

## సొంత పార్టీలా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న దుగ్యాల ప్రదీప్ కుమార్

### బిజెపి పట్టణ ప్రబారీ పల్లె సదానందం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లా అధ్యక్షుని సమ్మతి లేకుండా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం ప్రకటించిన మండల, పెద్దపల్లి మున్సిపల్ కమిటీలు చెల్లవని పట్టణ ప్రబారి పల్లె సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలతోపాటు పెద్దపల్లి మున్సిపల్ కమిటీలు చెల్లవని స్పష్టం చేశారు. బీజేపీ కేంద్ర పార్టీ నిర్ణయం మేరకు దేశంలో సంఘటన సంరచన ద్వారా మండల కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి మండల అధ్యక్షులు, మండల ప్రభారీలు కమిటీని ఏర్పాటు చేసి, దానిని జిల్లా అధ్యక్షుని ఆమోదంతో ప్రకటించాల్సి ఉంటుందని వారు గుర్తు చేశారు. అయితే దుగ్యాల ప్రదీప్ కుమార్ తన సొంత పార్టీలా వ్యవహరిస్తూ, నియంతృత్వ ధోరణిలో పెద్దపల్లి నియోజకవర్గంలో తనకు నచ్చిన రీతిలో పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి అమ్ముడుపోయి, డబ్బులు తీసుకొని పార్టీని భ్రష్టు పట్టించారని దుగ్యాల ప్రదీప్ కుమార్‌పై విమర్శలు గుప్పించారు. 130 గ్రామాలు ఉన్న నియోజకవర్గంలో కేవలం 10 నుండి 20 గ్రామాలే పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు. పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్రె సంజీవరెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ, ఆయనకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రభారీలు మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వద్ద డబ్బులు తీసుకొని నియోజకవర్గంతో తనకు సంబంధం లేదన్నట్టు ముఖం చాటేశారని దుగ్యాల ప్రదీప్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తాను ప్రత్యక్షంగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఎన్నికల్లో సొంత గ్రామంలోని సొంత బూత్‌లో కేవలం 20 ఓట్లకే పరిమితమైన దుగ్యాల ప్రదీప్ కుమార్ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ పటిష్టతకు చేసిన కృషి శూన్యమని అన్నారు. అలాగే పార్టీని భ్రష్టు పట్టించడానికి చేసిన ప్రోత్సాహం ఎంత అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ వారికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ని విమర్శిస్తూ కరీంనగర్‌లో దుగ్యాల ప్రదీప్ కుమార్ తన అనుచరగణంతో పత్రికా సమావేశం పెట్టడం నిజం కాదా అని నిలదీశారు. ఇక్కనైనా ప్రదీప్ కుమార్ బుద్ధి తెచ్చుకొని పార్టీని అభాసుపాలు చేసే ఇలాంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఆపాలని హెచ్చరించారు. కార్యకర్తలపైన కేసులు పెట్టించడం, వారి మధ్య గొడవలు పెట్టించడం దుగ్యాల ప్రదీప్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు అయిపోయినప్పటి నుంచి కనుమరుగైన ప్రదీప్ కుమార్, కేవలం తాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉండడం ఆ పదవిని తన స్వార్థం కోసం ఉపయోగించుకుంటూ తన ఆదేశాలతో నియోజకవర్గంలో కార్యక్రమాలను నిర్వహించడం తన నియంతృత్వ, కులహంకార ధోరణికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగ చక్రధర్ రెడ్డి, కంకణాల జ్యోతిబసు, గర్రెపెల్లి నారాయణస్వామి, కొమ్ము తిరుపతి, రామినేని రాజేంద్రప్రసాద్, పర్స సమ్మయ్య, మటం నర్సింగం, వెల్లంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్, కారంగుల నవీన్, అనిల్ పాల్గొన్నారు.

# మంథని వార్త

## 12 గ్రామపంచాయతీ లకు నూతన భవనాలు మంజూరు

మంథని ప్రభాతవార్త



మంథని డివిజన్ లోని నాలుగు మండలాల్లోని 12 గ్రామపంచాయతీలకు నూతన భవనాలు కోసం రూ.2.40కోట్ల నిధులు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేశారు. డివిజన్ లోని మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల్లో 12 గ్రామపంచాయతీ నూతన భవనాలకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కలెక్టర్ నూతన భవనాలను మంజూరు చేయడం చేశారు. మంజూరైన ప్రతి గ్రామ పంచాయతీకి 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. 12 గ్రామపంచాయతీ నూతన భవనాలకు 2 కోట్ల 40 లక్షలు మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ మంజూరు చేశారు. మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్‌మండలాల్లో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనాలు సంబంధించిన గ్రామాలలోనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

### మంథని గోదావరి భక్తుల పవిత్ర స్నానాలు



మంథని ప్రభాతవార్త

తొలి ఏకాదశి పర్వదినాలు పురస్కరించండి మంథని పట్టణంలో భక్తులు ఆదివారం గోదావరి నదిలో పవిత్ర స్థానాలు ఆచరించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెల్లవారుజామున గోదావరి నదికి పోటెత్తారు. భక్తులు పవిత్ర ఆచరించిన అనంతరం కమిషనర్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని దేవాలయాలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశిని పురస్కరించు కొని



పట్టణం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంక రించారు. గోదావరి తీరంలో అలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులు అన్నీ. చర్యలు తీసుకున్నారు. అదే విధంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

## ఆత్మీయ సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహించి 34 ఏళ్ల సుదీర్ఘ కాలం వివిధ హోదాలలో పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జి.ఆనంద్‌ను సిపిఐ రామగుండం నగర సమితి అభినందించింది. ఆదివారం ఆనంద్‌ను సిపిఐ నేతలు శాలువాతో సత్కరించారు. కె.కనక రాజు మాట్లాడుతూ ఆనంద్ ఉద్యోగానికి పూర్వం గోదావరిఖనిలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నేతగా ఎదిగారని కొనియాడారు. గౌతం గోవర్ధన్ మాట్లాడుతూ ఆనంద్ విద్యార్థి సమస్యలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.రమేష్ కుమార్, వై.లెనిన్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## నారాయణ ఆత్మీయ సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



హెచ్ఎంఎస్ అనుబంధ సింగరేణి మైనర్ సైడ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ ఆత్మీయ సభ ఆదివారం గోదావరిఖనిలోని స్ఫూర్తి భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంచలంచలుగా ఎదిగిన కార్మిక నాయకుడు జక్కుల నారాయణను ఆదర్శంగా తీసుకొని సమాజ హితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో ఉద్యోగానికి మాత్రమే విరమణ జరిగిందని, శేష జీవితమంతా ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా జక్కుల నారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమాలలో పనిచేశానని, అదే ఒరవడిని జీవితమంతా కొనసాగిస్తానని వెల్లడిరచారు. అనంతరం జక్కుల నారాయణను సబికులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు పులిమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, టిబిజికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సింగరేణి గుర్తింపు యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కంది రాజరత్నం, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకుడు ముక్క సుదర్శన్, గోదావరి కళా సంఘాల సమాఖ్య నాయకులు సోగాల వెంకటి, కనకం రమణయ్య, కాశిపాక రాజమోళి, మాల మహానాడు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, కో ఆర్డినేటర్ నంది నరేష్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎజ్జ రాజయ్య, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మణరావు, జూపాక పోశం, అందుగుల లింగయ్య, జగదీష్, దాసరి వెంకటేశ్వర్లు, నూకల మొండయ్య, పిట్టల వెంకటి, ఎరుకల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని శివాజీనగర్‌లోని బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సాంస్కృతిక జాతీయవాదమే ఆలంబనగా భారతీయ జనసంఫ్‌ను స్థాపించిన క్రాంతదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన సాహసి, తన జీవితాంతం హైందవ జాతీయవాదం కోసమే కృషి చేసిన తాపసి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి రవీందర్, మహావాది రామన్న, సొమారపు అరుణ్ కుమార్, సీతకారి చంద్రశేఖర్, దాసరి శ్రీనివాస్, గోపగాని నవీన్, చుక్కల రాములు, కొమ్మల స్వామి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తబితాలో చిన్నారులకు అన్నదానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్టీపీసీ కాజిపల్లికి చెందిన మేకల శ్రీధర్ యాదవ్ కుమారుడు మేకల శ్రీయాన్స్ కార్తీకేయ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలను రామగుండంలోని తబితా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు. అనంతరం ఆశ్రమ చిన్నారులకు అన్నదానం చేశారు. తదనంతరం ఆశ్రమంకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నాగరాజు శివకుమార్, మహేష్, నాగార్జున, మణిదీప్, రాజ్ కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్, ముజ్జు, శశి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనకు
# జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిది

ఎండపల్లి, ప్రభాతవార్త:



సమ సమాజ స్థాపనకు, దేశ అభివృద్ధికి ఎనలేని సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి పేర్కొన్నారు,ఆదివారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నె జితేందర్, గుమ్మడి లక్ష్మీ మ్మనారాయణ, మన్నె సురేష్, పవన్ అక్షయ్ రాజశేఖర్ శ్రీనాథ్ లచ్చయ్య సాయి రూపేష్ రాజయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపూజ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా భక్తులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అనంతరం గోమాత పూజతో పాటు హరిహరసత అయ్యప్ప స్వామి దర్శించుకుని అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు పొందారు, కార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు శ్రీమతి, తాటిపెల్లి సునీత ఈశ్వర్, ఆలయ పూజారి నరసింగరావు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, పెగడపల్లి:



ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రకాష్ జయంతి వేడుకలను బిజెపి మండల కన్వీనర్ గంగుల కొమురెల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంకేటి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొత్తూరి బాబు,షేర్ అంజన్న, పెంట నరేందర్,మండల ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకింది కిషోర్, పోరెడ్డి మల్లేష్, తడిగొండ అంజన్న, మన్నే రమేష్, తడగొండ శ్రీను, పోతుగంటి రాజేశం, అంకమల్ల అనిల్, రామచంద్ర రెడ్డి,బాసవేని కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహారం పండుగ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మొహారం పండుగ వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొందరు పులి వేషధారణతో పలు వీధులలో తిరుగుతూ పులి ఆటలు ఆడారు. అలాగే ఆయా అశూర్ఖానలలో కొద్దిరోజుల క్రితం ప్రతిష్టించిన పీర్లు,లాల్ సాయబ్ లను సాయంత్రం వేళలో భక్తులు వాటిని డప్పు చప్పుల్లతో గోదావరి నది వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లగా, వందలాది వందలాది మంది భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం గోదావరి నదిలో వాటిని నిమజ్జనం చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు పండగ సందడి కనిపించింది.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆలయాలను అలంకరించారు ప్రత్యేక పూజలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునే మహిళలు,యువతులు కుటుంబ సభ్యులు లేచి తలంటు స్నానం చేసి,ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మండల కేంద్రంలోని శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు.దేవతామూర్తులకు అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, తదితర పూజలు నిర్వహించారు. భక్తులు దేవాతామూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించకున్నారు. ఇండ్లల్లో పిండివంటలు చేసుకొని కుటుంబసభ్యులంతా కలిసి ఆరగించారు.

# పదవ రోజుకు చేరుకున్న భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు

### నీలా అవతారంగా శ్రీ భద్రకాళి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశమహావిద్యలలోని కాళి క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత ఈమె యముని యొక్క సంహార శక్తి ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. ఈమె భక్తులు దీర్ఘమైన ఆయుష్మును కలిగియుంటారు. అనగా ఈతి బాధలు ఈమె భక్తుల దరిచేరవు. ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుంది. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ఈ మాత ప్రసాదిస్తుంది. కాబట్టి ఈ మాతను నిత్యా అని శాస్త్రాలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.



# ధర్మపురి వార్త

## ముగిసిన అంతర్జాతీయ బిడబ్ల్యుఐ సదస్సు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మలేషియాలోని కౌలాలంపూర్ లో అంతర్జాతీయ వలస కార్మికులపై చట్టాలు పాటించవలసిన నియమాల గురించి మూడు రోజులుగా నిర్వహిస్తున్న సదస్సు ఆదివారంతో ముగిసింది.ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ వివిధ దేశాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్ళిన కార్మికుల యొక్క భద్రత, చట్టాల గురించి వివరించారన్నారు.అట్టి చట్టాలను అను సరించి వాణిజ్య అభివృద్ధిని పెంచుకోవడంలో భాగంగా జాతీయ అంతర్జాతీయ సంస్థలు కలిసి పనిచేయాలని ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ సదస్సులో ఇండోనేషియా ,పిలిపిని , ఇండియా , బంగ్లాదేశ్, నేపాల్, మలేషియా, కథర్ ,బెహరన్ ,క్రోసియా దేశాల సభ్యులు పాల్గొన్నారు. భారతదేశం నుండి తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యూనియన్ల సభ్యులు ,తెలంగాణ ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి, సుందరగిరి శంకర్ గౌడ్, కత్తర్ దేశంలో నడిపిస్తున్న సంస్థ నుండి తెలంగాణ గల్ఫ్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్లలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెనుగుమట్ల గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కస్తూరి సత్యం మాట్లాడుతూ సమైఖ్య భారతావని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ ఆయన ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి , నాయకులు బరిగల భూమయ్య, బైరం నారాయణ, కొక్కు లక్ష్మణ్, సంకటి గంగర్నాజ, భీమ మహేష్ ,సాయిని రాజేందర్, హనుమండ్ల రాఘవరెడ్డి, ఏలేటి స్వామి రెడ్డి, సాంబార్ శ్రీనివాస్, సామా అనంతరెడ్డి, సబిని వేణి సుమన్, లక్ష్మణ్ ముదిరాజ్, తూకుంట్ల మహేందర్ రావు, పప్పుల తిరుపతి, బత్తుల శ్రీను, గడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి పక్కనే.. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం

- ఇష్టారాజ్యంగా అధికార పార్టీ నిర్ణయాలు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు
- కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి నిర్మాణం ఆపాలని మొర



**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లో అధికార పార్టీ నేతలు నాయకులు తమకు ఇష్టం వచ్చిన రీతిలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనుల పేరుతో వారు తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రభుత్వం అధికారులు సైతం మోనంగా ఉండటంతో బాటుగా చోద్యం చూస్తున్నారు. ఇందుకు ఉదాహరణ సుందరగిరి గ్రామం లో ప్రభుత్వ బడి పక్కనే ఇటీవల విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిన వైనం చూస్తే అర్థం అవుతుంది. గ్రామం లో ఎన్నో చోట్ల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ కేవలం బడి పక్కన్నే పట్టు బట్టి నిర్మాణం చేపడుతున్నారు. దారి లేని సదరు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం వలన మొట్ట మొదటగా స్కూల్ విద్యార్థులకు మేజర్ గా నష్టం జరిగే విధంగా ఉన్నది. నిర్మాణ పనులు మొదలైతే సబ్ స్టేషన్ నిర్మాణం నిమిత్తం సామాగ్రి తెచ్చే లారీలు యథేచ్ఛగా స్కూల్లో నుండి రావాల్సిందే. స్కూల్ కాకుండా వేరే చోట్ల నుండి లోపలికి రావటానికి దారులు లేవు. ఇప్పటికే నిర్మాణం పేరుతో నర్సరీ ని సైతం ఎత్తేశారు. పల్లె ప్రకృతి వనం కూడా దెబ్బ తినే ప్రమాదం ఉన్నది. అన్ని దిక్కుల నుండి కూడా సబ్ స్టేషన్ నిర్మాణంనకు దారి లేదు. పాఠశాలలను కాపాడవల్సిన అధికారులు, అధికార పార్టీ నేతలు తీసుకుంటున్న నిర్ణయాలకు తలోగ్గాల్సి వస్తుందని చెప్పకనే చెబుతూ, తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యా శాఖ, మండల విద్యా శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే బడి పక్కన నిర్మాణం అవుతున్న సబ్ స్టేషన్ నిర్మాణం మరొక చోటుకు మార్చాలని, పాఠశాల ను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఒక వేళ నిర్మాణం కొనసాగితే గుట్ట నుండి వచ్చే వర్షం నీరు కూడా ఈ సబ్ స్టేషన్ దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఇన్ని అభ్యంతరాల నడుమ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మొట్ట మొదటగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందని గ్రామస్థులు అంటున్నారు. తాజా మాజీలు స్వంత నిర్ణయాలు తీసుకోవడంలో ఉత్సాహం చూపుతున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ జరుపకుండానే ప్రజాభివృద్ధి పనులను కేవలం ఇద్దరు, ముగ్గురు కను సైగలలోనే నిర్ణయాలు తీసుకుంటున్నారు. పదవీ అయిపోయిన తర్వాత కూడా తాజా మాజీలు ఏవిధంగా గ్రామ అభివృద్ధి పనుల నిర్ణయాలు తీసుకుంటారో చెప్పాలని సుందరగిరి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పశు వైద్య కేంద్రం...

- అధ్వానంగా ఆసుపత్రి ప్రాంగణం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**




కొంత మంది వ్యక్తులు పశువుల ఆసుపత్రిని కూడా వదలడం లేదు.... అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా పశువుల ఆసుపత్రిని వాడుకుంటూ ఆసుపత్రి ప్రాంగణాన్ని అధ్వానంగా తయారు చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు, జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పశు వైద్య కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. రోజు రాత్రి అయితే తాగుబోతులకు అడ్డగా ఈ ఆసుపత్రి ప్రాంగణం ఉంటుంది. విశాలమైన వాతావరణంలో ప్రశాంతంగా ఉన్న ఈ ఆసుపత్రి పశువుల వైద్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేయగా మనుషుల రూపంలో కొంతమంది పశువులు ఈ అడ్డాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుకుంటున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న ఈ ఆసుపత్రిలో ప్రతిరోజు రాత్రి సమయంలో గుంపులు గుంపులుగా మనుషులు చేరి విచ్చల విడిగా మద్యం సేవించి బీరు బాటిల్లను సైతం పగలగొట్టి ఆ ప్రాంగణాన్ని నాశనం చేస్తున్నారు. ఒకవైపు గేటు మూసి ఉన్నప్పటికి లోపలికి మాత్రం పశువుల లాగా మనుషులు వెళ్లి ఆసుపత్రిని తాగుబోతుల అడ్డగా మార్చారు. ప్రతిరోజు ఉదయం ఒక పేపర్ బాయ్ తన పేపర్ ను ఆసుపత్రి లోపల వేయాలంటే గేటు వేసి ఉంది. లోపలికి వెళ్తే ఏమైనా అంటారేమో అని ఆ పేపర్ కు ఒక రబ్బర్ వేసి గేటు లోపల విసిరేస్తున్నారు. అలా విసిరేసిన పేపర్లు గత వారం రోజులుగా దానిని తీసిన వారు లేరు. కానీ కొంత మంది తాగుబోతులకు మాత్రం ఇది అడ్డగా మారింది. వాళ్ల మాత్రం యదేచ్ఛగా ఆసుపత్రి లోపలికి వెళ్లి లోపల మద్యం సేవిస్తూ బర్త్డే పార్టీలు చేస్తూ తెల్లవారులు అక్కడ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. అనంతరం వారు తిన్న ప్లేట్లు, తాగిన గ్లాసులు మొత్తం ఆసుపత్రి ప్రాంగణంలో వదిలేసి వెళుతున్నారు. పశువుల ఆసుపత్రిని ఆనుకొని ఒక దేవాలయం ఉంది... కనీస విలువలు లేకుండా పశువుల వైద్యశాలను నాశనం చేస్తున్న వారిపై అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎదురుగా ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా పవిత్రమైనటువంటి పశువైద్యశాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చిన వారిని గుర్తించి పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# సమాజానికి సందేశాత్మక లఘు చిత్రాలు అవసరం

- గోదావరిఖని ఎసిపి మడత రమేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సమాజానికి సందేశాత్మక లఘు చిత్రాలను అవసరమని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు.తెలంగాణ 2లెఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో రాపల్లి కుమార్ పటేల్ రచన దర్శకత్వం, నిర్మాణంలో 'రక్షణ' అనే లఘు చిత్రాన్ని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గోదావరిఖని ఎసిపి రమేష్ చేతుల మీదుగా ఆదివారం క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మంచి మార్పు తీసుకోని వచ్చే విధంగా షార్ట్ ఫిల్మ్‌లను నిర్మించాలన్నారు. ఈ లఘు చిత్రంలో నటీనటులుగా సంటి రమాకాంత్, దామర రాజేష్, వనపర్తి ప్రభాస్, స్వరూప రాణి, నిక్కత్, నిర్మల, రాజేశ్వరి, 2చెతన్య రాణి, జక్కుల స్వప్న, సిరిశెట్టి తిరుపతి గౌడ్ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దామర శంకర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా, చంద్రపాల్, కొమ్ము కుమార్ యాదవ్, మేకల శ్రీకాంత్, పిఎన్ పటేల్, ఉపేందర్, విజయ్ కుమార్, వంగ శ్రీనివాస్ గౌడ్, నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ లింగం, కళావతి ,మధు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా తొలి ఏకాదశి పండగ వేడుకలు

## -నృసింహాలయాన్ని దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తొలి ఏకాదశి పండుగ వేడుకల్ని ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం వేళలో స్థానిక శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఉదయం వేళలో గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం స్థానిక లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. అనంతరం ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ , అర్చక బృందం మంత్రిని సన్మానించారు. పండగల సందర్భంగా ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది.

# చందుర్తి శ్రీ మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన

## పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**చందుర్తి జులై 6 ప్రభాతవార్త:**

చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి ృ ఆలయంలో సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పర్వదినాన అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం అనవైతికి వస్తుంది, అఖండ భజన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ృ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాధు సజ్జన భజన మండలి వారు గత 21 సంవత్సరాల క్రితం వర్షాలు లేకుంటే అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించి అఖండ భజనను ప్రారంభించారని ఆనాటి నుండి 21 సంవత్సరాలుగా అఖండ భజన నిర్వహించడం ఆనవాయితీ ఆ వస్తున్న క్రమంలో తను కూడా నిర్విరామంగా 21 సంవత్సరాలుగా అమ్మవారిని దర్శించుకొని భజనలో పాల్గొనడం జరుగుతుందన్నారు,21 సంవత్సరాల క్రితం దీపా ధారణ చేశారని, ఇప్పటివరకు స్వయంగా వచ్చి దీపదారణ చేస్తున్నానని పదవి ఉన్నా లేకున్నా వస్తున్నట్లు తెలిపారు.అనాడు ఒకే రోజు చందుర్తి మండల కేంద్రంలో మూడు దేవాలయాలకు నిధులు వచ్చి దేవాలయాల నిర్మాణానికి అంకురార్పణ చేయడం జరిగిందని తెలిపారు..అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆస్టశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు నాయకులు నాగం కుమార్,చిలుక పెంటయ్య, మార్త సత్తయ్య, పులి సత్యం, దారంచంద్రం, గొట్టే ప్రభాకర్, అల్లాడి రమేష్, ప్రతాప రామకృష్ణ, మొకిలే విజయేందర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బాసెట్టి భాస్కర్, మేడిశెట్టి రాజు, గోపాలస్వామి, మొగులయ్య, కత్తి తిరుపతి, శంకర్, సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, షిరిడి మల్లేశం నిర్వాహకులు పాల్గొన్నారు.

